ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి



బాపట్ల జిల్లా వార్తలు

5

సోమవారం 22 ఏప్రిల్ 2024



చంద్రబాబు నుంచి బీఫారాలు అందుకున్న బాపట్ల జిల్లా నేతలు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, నక్కా ఆనందబాబు, వేగేశన నరేంద్రవదర్మ, ఎం.ఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, విజయకుమార్, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్

విజయీభవ


- బీ ఫారాలు అందజేసి ఆశీర్వచనాలు
- అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన చంద్రబాబు
- ఉండవల్లిలోని తన నివాసంలో బీఫారాల పంపిణీ
- ఇక 20 రోజులే.. అలసత్వం తగదని అధినేత దిశానిర్దేశం

8లో..

ఎన్నికల వేళా.. ఇసుక దోపిడీ



- ఎన్నికల కోడ్ కొరడా ఝుళిపిస్తున్నా దడవని ఇసుక దొంగలు
- అన్నవరంలో ఎమ్మెల్యే బంధువుపైనే ఆరోపణలన్నీ
- ఏ అనుమతీ లేకపోయినా పగలు, రాత్రి ఇసుక దోపిడీ
- అన్నవరంలో దాడులు ఓకే... మరి పెదకొండూరులో?
- ఇక్కడ జీసీకేసీ ఉద్యోగినని చెప్పి అనధికార వ్యాపారం
- రోజుకు ఒక్కో రీచ్‌లో రూ.20 నుంచి రూ.30 లక్షల వ్యాపారం
- ఇదంతా ఎవరి జేబుల్లోకి?
- మైనింగ్ శాఖ వదిలేసింది... ఎట్టకేలకు పోలీసుల దాడులు



నదిలో ఇసుక తీయటంతో భారీగా ఏర్పడిన గుంతలు

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా ఇసుక దందా ఆగడం లేదు. లక్షలాది రూపాయల విలువ చేసే ఇసుకను పెద్దయెత్తున యంత్రాలతో తవ్వి, గుట్టలు పోయడం, లారీలకు లోడు చేస్తున్నా.. రాత్రివేళల్లో గుట్టు చప్పుడు కాకుం డా తరలిస్తున్నా పట్టించుకోవడం లేదు. వందలాది లారీలతో ఇసుకను పరిమితికి మించి తరలిస్తున్నారంటూ పెద్ద ఎత్తున విమ ర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో అధికారులు రీచ్‌ల వద్దకు వెళ్లి పరిశీలించి హెచ్చరికలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. గతంలోనే అన్నీ మూసెయ్యాలని జాతీయ హరి త ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేస్తే, ఈ రీచ్‌లలో ఎట్లా తవ్వకాలు జరిగిపోతాయో? పైగా పగలు మాత్రమే కాకుండా రాత్రి కూడా తవ్వకు పో తుంటే అధికారులు ఏం చేస్తున్నారనేది ప్రశ్న. ఆ అక్రమాలను నియంత్రించాల్సిన ఎస్ఈబీకి అంతా తెలిసినా, తెలియనట్టు అటువైపు కూడా చూడ డం లేదు. ఎవరైనా లారీల యజమానులు కేసులు రాస్తారేమో, బిల్లులు లేకుండా ఎట్లాగని ప్రశ్నిస్తే మాత్రం... ఏ అధికారీ మన రీచ్‌వైపు కన్నెత్తి కూడా చూడరని, గుమస్తా నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల వరకు మామూళ్లు వెళ్లిపోతాయని చెబుతున్నారంటే వీరికి అధికార, రాజకీయ అండదండలు ఏమేర ఉన్నాయనేది అర్థమవుతుంది.

కొల్లిపర మండలం అన్నవరపు లంకలో ఇసుక తవ్వకాలు

కొల్లిపర, దుగ్గిరాల, ఏప్రిల్ 21: ఎన్నికల కోడ్ వచ్చినా అధికార దందాకు మాత్రం ఏ ఆటంకం లేదు. దీనికి తోడు మామూళ్ల మత్తు... ఈ రెండూ కలసి అధికారుల కళ్లు కప్పేస్తున్నాయి. ఒక్కో రీచ్‌లో రోజుకు 150 నుంచి 200కుపైగా లారీల ఇసుక తరలించేస్తూ రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఒక్క రోజులో వెనకేసేస్తున్నారంటే ఇంతకంటే మంచి వ్యాపారం ఏముంటుంది? అందుకే అధికార పార్టీ నేతల బంధువులు తమ అధికారాన్ని అండగా పెట్టుకుని కింది నుంచి, పై అధికారి వరకు మామూళ్లు ఇచ్చేస్తున్నామంటూ, ఇసుక దోపిడీకి అడ్డూ అదుపూ లేకుండా తెగబడుతున్నారు. కృషానది కి మరోపక్కనున్న కృష్ణా జిల్లాలో ఒక్క రీచ్ కూడా లేకుండా అన్నీ మూసేశారు. కానీ గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో మాత్రం అనధికార రీచ్‌లు యథేచ్ఛగా నడిచిపోతూనే ఉన్నాయి. వేటికీ అనుమతి లేదని, గతంలోనే అన్నీ మూసెయ్యాలని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేస్తే, ఈ రీచ్‌లలో ఎట్లా తవ్వకాలు జరిగిపోతాయో? పైగా పగలు మాత్రమే కాకుండా రాత్రికూడా తవ్వకు పోతుంటే అధికారులు ఏం చేస్తున్నారనేది ప్రశ్న. ఆ అక్రమాలను నియంత్రించాల్సిన ఎస్ఈబీకి అంతా తెలిసినా, తెలియనట్టు అటువైపు కూడా చూడడం లేదు. తాజాగా గుంటూరు ఏఎస్పీ నచికేత్ షెలికే నేరుగా అన్నవరం రీచ్‌పై దాడిచేసి 33 లారీలు, రెండు పొక్లెయిన్‌లను పట్టుకుని కేసులు నమోదు చేశారు. ఈ రీచ్ గత కొన్ని సంవత్సరాలుగా ఓ అధికార పార్టీ నేత బంధువు చేతిలో నడుస్తూనే ఉంది. అయితే ఆయన గుంటూరు నుంచి బయలుదేరిన సమాచారం తెలిసి పోలీసు, ఎస్ఈబీ శాఖల్లోని కొందరు కిందిస్థాయి సిబ్బంది సమాచారం చేరవేసేందుకు శతవిధాలా ప్రయత్నించారు. ఆయన వారికి అందుబాటులో లేకపోవటం వల్లే అన్ని లారీలు దొరికి పోయాయని, లేకుంటే ఏఎస్పీ వెళ్లినా గతంలో దాడులు జరిపినప్పుడు ఎదురనట్లే ఒక్క లారీకూడా దొరక్కుండా తిరిగి రావలసి వచ్చేదనేది సమాచారం. ఇది అన్నవరం రీచ్‌లో నడుస్తున్న దందా పరిస్థితి అయితే, దుగ్గిరాల మండలం పెదకొండూరు దగ్గర మరో అనధికార దందా యదేచ్ఛగా సాగుతోంది. ఇక్కడ పగలు బుసక లారీలు, రాత్రి ఇసుక తరలిపోతోంది. ఎన్నికల కోడ్ రాక ముందు ఈ తరహాలో నడిస్తే, కోడ్ వచ్చాక పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుకను తరలించేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇసుక తవ్వకాల అనుమతిని ప్రభుత్వం నుంచి తీసుకున్న జీ.సి.కె.సి సంస్థలో ఉద్యోగినని చెప్పి ఒక వ్యక్తి ఈ దందాను నడుపుతుంటే, ఇతనికి గతంలో ఇసుక అనుమతులు పొందిన జె.పి సంస్థలో పనిచేసిన మరో ఇద్దరు ఇతనికి తోడై అక్రమ దందా నడిపేస్తున్నారనేది సమాచారం. ఇక్కడ స్థానికులు గతంలో లారీలను పట్టించినా తవ్వకాలు మాత్రం ఆగటంలేదు.

ఎన్నికల కోడ్ ఉన్నా అధికారంతో బరితెగించి..

కృష్ణాతీరంలో ఎక్కడ రీచ్ ఉన్నా ఒక్కో రీచ్ ఒక అధికార పార్టీ నేత కనుసన్నలలోనే నడిచింది. అయితే అవన్నీ మైనింగ్ శాఖ అనుమతులిచ్చిన రీచ్‌లే. అయితే అన్నవరపులంక రీచ్ మాత్రం ఏ అనుమతులూ లేకుండా ఇప్పటి వరకు సాగిపోతూ వచ్చింది. అయితే తాజాగా ఓ ఏఎస్పీ స్థాయి అధికారి దాడి చేస్తేకానీ లారీలను పట్టుకోలేని పరిస్థితి. అయితే ఈ దందా స్థానికంగా ఉన్న అధికారులందరికీ తెలిసిందే. నిన్నటి వరకు అధికారిక సిఫార్సులు ఒకటి యతే, ప్రస్తుతం అన్ని శాఖలకు మామూళ్లు అందించటమే కారణంగా చెబుతున్నారు. ఏది ఏమైనా 33 లారీలు, రెండు పొక్లెయిన్‌లు ఒకేసారి రీచ్‌లో దొరకటం ఈ మధ్యకాలంలో ఇదే పెద్ద దాడిగా చెబుతున్నారు. స్వాధీనం చేసుకున్న లారీలన్నిటినీ కొల్లిపర తీసుకొచ్చి వేర్వేరు ప్రాంతాల్లో ఉంచారు. వీటిలో రెండు లారీలు ఇసుక లోడ్‌తో ఉంటే, మిగిలిన 31 లారీలు ఖాళీగా నదిలో బారులుతీరి ఉన్నవే. మరో రెండు ఎక్స్‌కవేటర్‌లను పట్టుకున్నట్టు శుక్రవారమే కేసు నమోదుచేసి కోర్టుకు పెట్టామనేది పోలీసుల మాట. అయితే ఈ రీచ్‌లో తవ్వకాలు నాలుగేళ్లుగా సాగుతుంటే, మధ్యలో బుసక వంటికోసం తాత్కాలిక అనుమతులు తీసుకోవటం, వాటిని అడ్డుపెట్టుకుని ఇసుక తవ్వకాలు జరిపటం పరిపాటిగా మారిందని చెబుతున్నారు. ఇప్పుడు కూడా 33 లారీలను పట్టుకున్నారు కానీ, ఈ రీచ్‌లో ఇసుక తవ్వకాల వెనకున్న పెద్దలుకానీ, నిర్వాహకులు ఎవరనేదానిపై మాత్రం పోలీసులు పెదవి విప్పటమే లేదు. వాస్తవానికి లారీల యజమానులు తమ లారీలను రీచ్‌కు అనుమతి ఉందని చెప్పినచోటకే పంపుతారు. అయితే ఏ రీచ్‌లో అనుమతులున్నాయనేది మైనింగ్ శాఖ ఎప్పటికప్పుడు గోప్యంగా ఉంచుతుండటంతో, నిజమైన అనుమతులు ఎక్కడ ఉన్నాయో! వేటికి లేవో తెలియక లారీల యజమానులు ఇసుక కోసం రీచ్‌లకు పంపుతూనే ఉన్నారు. అయితే అక్కడ రీచ్ ఎవరు నడుపుతున్నారో? తవ్వకాలకు కారణమయిన అక్రమార్కులు ఎవరనేది లారీల వారిని కానీ, స్థానికులను కానీ అడిగితే చెప్పేమాటే. కానీ ఆ దిశగా మాత్రం పోలీసులు ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవటం విమర్శలకు తావిస్తోంది. గతంలోకూడా ఈపూరు-కొలూరు మధ్య ఇసుక లారీలను పోలీసులు పట్టుకుంటే, ఏ రీచ్‌లో తీసుకొచ్చింది? ఎంత చెల్లించిందీ అన్ని వివరాలు చెప్పి, వారిపై చర్యలు తీసుకోకుండా మాపై దాడులేంటంటూ లారీలను ఆపేసి నిరసన తెలిపిన పరిస్థితి ఉంది. వాస్తవానికి అన్నవరపు లంక రీచ్‌లోనూ ఇదే పరిస్థితి ఉంది. లారీలను పట్టుకున్నారు సరే... ఆ రీచ్‌లో అసలు ఎంత ఇసుక తవ్వేశారు? ఎంత పరిమాణంలో తరలిపోతే, ప్రభుత్వ ఆదాయానికి ఎంత నష్టం వచ్చిందనే దానిపై మైనింగ్ శాఖ వెంటనే రంగంలోకి దిగి రీచ్‌లో తనిఖీలు చెయ్యాల్సిఉంటే, నేటికీ ఆ శాఖ అధికారులు అది మా పనికాదన్నట్టు అడుగు కూడా రీచ్‌లో పెట్టలేదు. అంటే దీనివెనుక మామూళ్ల వ్యవహారం పనిచేస్తుందా! లేక అధికారం అజమాయిషీ చేస్తుందా అనేది అర్థంకాని విషయం.



● కొల్లిపర మండలం అన్నవరపు లంక ఇసుక రీచ్‌లో పట్టుకున్న 33 లారీలు

ఐదేళ్ల నుంచి ఆగని దోపిడి

తుళ్ళూరు: నిషేధిత రీచ్ అయినా ఐదేళ్ల నుంచి ఇసుక దందా నడుస్తోంది. ఎన్నికల కోడ్ వచ్చినా అధికార పార్టీ వారికి అధికారులు దాసోహం అంటున్నారు. ఉద్దండ్రాయునిపాలెం ఇసుక రీచ్‌లో ఇప్పటికీ ఇసుక దోపిడి జరుగుతోంది. నిషేధిత రీచ్ అయినా దందా ఆగటం లేదు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు నిద్రపోతున్నట్టు నటిస్తున్నారు. కళ్ళ ఎదుట ఇసుక నిల్వలు బారీగా కనబడుతున్నా చర్యలు తీసుకోవటం లేదు. కృష్ణానదిలో నుంచి ఇసుకను తోడి రాజధాని శంకుస్థాపన ప్రదేశంలో అక్రమార్కులు నిల్వ ఉంచుతున్నారు. దానిని రాత్రి ళ్లు లారీలకు లోడు చేసి అమ్మేసుకుంటున్నారు. ఎన్నికల కోడ్ రాక ముందు రేయింబవళ్లు ఉద్దండ్రాయునిపాలెం నుంచి ఇసుక లారీలు తుళ్లూరు పోలీస్ స్టేషన్ మీదుగా వెళుతున్నా చర్యలు శూన్యం. పెద్ద ఎత్తున్న ఇసుక దందా వైసీపీ ప్రజా ప్రతినిధి ఒకరు చేశారు. ఆ ఒకరు ఎవరు అనేది అందరికి తెలిసిందే. అక్రమ కేసులు పెడతారేమోనని ఆఖరికి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ శ్రేణులు కూడా మిన్నకుండిపోయారు. ఈ ఐదేళ్లల్లో ఇసుక దందా మీద వందల కోట్లు సంపాదించారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.



రాజధాని శంకుస్థాపన ప్రదేశంలో నిల్వ చేసిన అక్రమ ఇసుక



పెదకొండూరు వద్ద కరకట్టపై నిలిపివున్న లారీలు

పెదకొండూరు రీచ్‌లో ఇంటి దొంగల దోపిడీ

దుగ్గిరాల మండలం పెదకొండూరు రీచ్‌లో ఇంటి దొంగలు దోచుకుపోతున్నారు. రోజుకు 200కుపైగా లారీల ఇసుక తరలించుకుపోతున్నారు. దీనికి దగ్గర్లోని అన్నవరం రీచ్‌లో ఏఎస్పీ స్థాయి అధికారి దాడులుచేసి లారీలను పట్టుకున్నా, ఇక్కడ మాత్రం ఒక్క గంట కూడా ఇసుక తరలింపులు, తవ్వకాలు ఆపలేదు. పగలు, రాత్రి అడ్డులేకుండా ఇసుక తవ్వకు పోతున్నారు. జె.పి సంస్థకు ఇసుక తవ్వకాల కాంట్రాక్ట్ ముగిశాక జీ.సి.కె.సి సంస్థకు ప్రభుత్వం ఇసుక తవ్వకాలు అప్పగించింది. అయితే తాజాగా గ్రీన్‌ట్రిబ్యునల్ ఆదేశాలతో రీచ్‌లకు అనుమతులు లేని పరిస్థితి. పెదకొండూరు రీచ్‌లో మాత్రం జీ.సి.కె.సి సంస్థలో ఉద్యోగినని చెప్పి పేరు మార్చుకుని మరీ దందా నడుపుతున్నాడని చెబుతున్నారు. ప్రముఖ సినీ హీరోయిన్ ప్రణీత పేరుతో ఉండే అతను తన పేరు వెనుక రెడ్డి చేర్చుకుని తాను సంస్థలో ఉద్యోగిననిచెప్పి చెలామణి చేస్తున్నాడని చెబుతున్నారు. ఇతనికి తోడు గతంలో జె.పి సంస్థలో ఉద్యోగులుగా ఉంటూ దందా నడిపిన అనుభవం ఉన్న మరో ఇద్దరు కూడా చేరి పెదకొండూరులో దందాను నడుపుతున్నట్టు చెబుతున్నారు. కృష్ణా జిల్లాలో తవ్వకాలు నిలిపేయటం, ఇసుకకు డిమాండ్ పెరగటంతో 18 టన్నులు పొయ్యాల్సిన లారీలో 35 నుంచి 45 టన్నుల వరకు ఇసుక పోసి లారీకి రూ.6వేల నుంచి 8వేల వరకు తీసుకునేవారు. ప్రస్తుతం ఒక్క లారీ దర రీచ్‌లోనే రూ.14వేల నుంచి రూ.20వేల వరకు ఉందంటే వీరి దందా విలువ ఎంతనేది అర్థమవుతుంది. రోజుకు 200 లారీల ఇసుక తరలించటమంటే చాలా తేలికగా చెబుతున్నారు. ఒక్క రోజుకు వీటి విలువే రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఉందనుకుంటే, ఈ మొత్తం ఎక్కడికి పోతుందనేది ప్రశ్నే. ఎవరైనా లారీల యజమానులు కేసులు రాస్తారేమో, బిల్లులు లేకుండా ఎట్లాగని ప్రశ్నిస్తే మాత్రం... ఏ అధికారీ మన రీచ్‌వైపు కన్నెత్తి కూడా చూడరని, గుమస్తా నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల వరకు మామూళ్లు వెళ్లిపోతాయని, మీరు బయపడాల్సిన పనిలేదని బహిరంగంగానే చెబుతున్నారంటే వీరికి అధికార, రాజకీయ అండదండలు ఏమేర ఉన్నాయనేది అర్థమవుతుంది. గతంలో మూడు లారీలు పట్టిచ్చామని, వాటిని చిన్నపాటి ఫైన్‌తో వదిలేశారని, తర్వాత మేము అడ్డుకోబోతే పోలీసులు, అధికార పార్టీ నాయకులతో బెదిరింపులకు పాల్పడ్డారని, భయంతో మేముకూడా వదిలేశామని, పెదకొండూరు వాసులు చెబుతున్నారు. అసలే ఎన్నికల వేళ, అధికార పార్టీ అభ్యర్థులకూ ఖర్చులు ఉండటంతో రోజువారీ ఖర్చులు మేమే చూసుకుంటున్నామని చెప్పటం కొసమెరుపు.

నేడు, రేపు షర్మిల పర్యటన

అద్దంకిలో పీసీసీ చీఫ్ రోడ్ షో ● రేపు కాంగ్రెస్‌లో చేరనున్న ఆమంచి

చీరాల, అద్దంకిటౌన్, ఏప్రిల్ 21: వైఎస్ షర్మిల.. నాడు జగనన్న వదిలిన బాణం. అదే బాణం.. అదే జగన్‌ను అధికార పీఠం నుంచి దింపేందుకు పీసీసీ చీఫ్‌గా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో చీరాల, అద్దంకి నియోజకవర్గాల్లో ఆమె పర్యటించనున్నారు. షర్మిల పర్యటనపై రాజకీయ వర్గాల్లో, ఇటు సామాన్య ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఆమె ప్రసంగాలపై జోరుగా చర్చ సాగుతోంది. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలి హోదాలో వైఎస్ షర్మిల మంగళవారం చీరాల రానున్నారు. గత ఎన్నికల సమయంలో వైసీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా షర్మిల బస్సు యాత్ర చీరాల వచ్చి జగనన్న వదిలిన బాణాన్ని అంటూ అప్పటి చీరాల వైసీపీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌ను గెలిపించమని కోరుతూ ప్రచారం చేశారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల క్రమంలో పీసీసీ చీఫ్‌గా అదే చీరాలలో షర్మిల అన్న జగన్‌రెడ్డిపై విమర్శల వర్షం కురిపించేందుకు రానున్నారు. రాజకీయ సంచలనాలకు కేంద్ర బిందువైన మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆమె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి, బీఫారం అందుకుంటారని నేతలు తెలిపారు.

నేడు అద్దంకిలో పర్యటన

ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్ షర్మిల సోమవారం అద్దంకిలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అద్దంకి అభ్యర్థి అడుసుమల్లి కిశోర్‌బాబు కోరారు. ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో షర్మిల పర్యటన వివరాలను ఆయన ప్రకటించారు. షర్మిల సోమవారం సాయంత్రం 7 గంటలకు పట్టణంలోకి వస్తారన్నారు. రామ్‌నగర్ జంక్షన్ నుంచి పాతబస్టాండ్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు రోడ్ షో జరుగుతుందన్నారు. అనంతరం జరిగే కార్నర్ బహిరంగ సభలో షర్మిల మాట్లాడతారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూళిపాళ్ల కల్యాణ చక్రవర్తి, పీసీసీ మాజీ జాయింట్ సెక్రటరి కోరే సురేంద్రనాథ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలచంద్రుడునాయక్, డీసీసీ జనరల్ సెక్రటరి బీ శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు పీవీ సురేష్‌బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లగండ్ల శ్రీనివాసరావు, మస్తాన్‌వలి, మహిళ నాయకులు డీ రోజారాణి పాల్గొన్నారు.

రేపు చీరాలకు రాక

షర్మిల మంగళవారం చీరాల వస్తారని ఆమంచి కృష్ణమోహన్ చెప్పారు. పందిళ్లపల్లిలోని తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమంచి మాట్లాడుతూ ముందుగా షర్మిల తన ఇంటికి వస్తారన్నారు. ఆమె సమక్షంలో తాను, తన అనుయాయులు కాంగ్రెస్ పార్టీలో చేరతామన్నారు. అనంతరం చీరాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా షర్మిల నుంచి బీఫారం అందుకుంటానని చెప్పారు. అనంతరం ర్యాలీగా రామన్నపేట, వేటపాలెం, దేశాయిపేట, జాండ్రపేట, ముంతావారిసెంటర్ మీదుగా గడియార స్తంభం సెంటర్ వరకు ప్రదర్శన జరుగుతుందన్నారు. అక్కడ ప్రజలనుద్దేశించి షర్మిల ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తన అనుయాయులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమంచి కోరారు.



మాట్లాడుతున్న కిశోర్‌బాబు

హామీ ఇస్తే.. అంతే?

- అటకెక్కిన జగనన్న హామీలు
- కలగానే ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణం
- మూడేళ్లుగా పునాదుల్లోనే వైద్య కళాశాల, ఆస్పత్రి
- ప్రకటనల్లోనే అంతర్గత రోడ్లు, సమ్మర్‌స్టోరేజి ట్యాంకు
- నమ్మించి సీఎం మోసం చేశారంటున్న బాపట్ల వాసులు

బాపట్ల, ఏప్రిల్ 21: జగన్.. మాట తప్పరు.. మడమ తిప్పరు.. అన్న మాటలు నీటి మూటలుగానే మిగిలాయి. బహిరంగ సభలు పెట్టి ప్రజల సమక్షంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ముఖ్యమంత్రి జగన్ పూర్తిగా విఫలమయ్యారు. ఏళ్లు గడుస్తున్నా సీఎం హోదాలో స్వయంగా జగన్ ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. దీంతో జగన్ హామీ ఇచ్చాడంటే చేయడంటే అనే భావన ప్రజల్లో నెలకొంది. బాపట్ల జిల్లా అవిర్భావం తర్వాత 2022 ఆగస్టు 11న తొలిసారిగా ముఖ్యమంత్రి జగన్ బాపట్ల వచ్చారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బాపట్ల అభివృద్ధికి ఎన్నో హామీలు ఇచ్చారు. అయితే వాటికి సంబంధించి ఒక్క హామీ కూడా నెరవేరిన దాఖలాలు లేవు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రకటించిన హామీలన్నీ అటకెక్కాయి. ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయారు.

● 2021 మేలో బాపట్లలో వైద్య కళాశాలకు వర్చువల్‌గా సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. కళాశాలకి దాతలు 55 ఎకరాల భూమిని ఇచ్చారు. రూ.505 కోట్లు కేటాయించినట్లు ప్రకటించి పనులు ప్రారంభించారు. 2023 నాటికి భవనాల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. కళాశాలతోపాటు ఆస్పత్రిని పూర్తి చేసి అడ్మిషన్లు ప్రారంభిస్తామని గొప్పలు చెప్పారు. అయితే 2024 నాటికి కూడా ఆ గొప్పలు అమలయ్యే పరిస్థితి కానరావడంలేదు. మూడేళ్లుగా కళాశాల భవనాలు పునాదుల దశలోనే ఉన్నాయి. నిర్మాణ పనులు ఒక అడుగు ముందుకేస్తే నాలుగు అడుగులు వెనక్కు వెళ్తున్నాయి.

● బాపట్లలో 50 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణం చేస్తామని సీఎం జగన్ ప్రకటించారు. అయితే నేటికి దాని ఊసే లేదు.

● బాపట్ల పట్టణంలోని అంతర్గతరోడ్ల అభివృద్ధికి రూ.10 కోట్లు నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. అయితే నేటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు.



విద్యానగర్‌లో విస్తరించిన రోడ్డు నిర్మించకుండా వదిలేసిన దృశ్యం

● పట్టణ జనాభా నీటి అవసరాలకు సమ్మర్‌స్టోరేజి ట్యాంక్ సామర్థ్యం చాలడంలేదని మరొక ట్యాంక్ నిర్మాణానికి రూ.18 కోట్లు ఇస్తామని జగన్ ప్రకటించారు. అయితే ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి తప్పడంలేదు.



● బాపట్లలో పునాదుల దశలో ఉన్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులు

వ్యాపార రంగం అభివృద్ధికి కృషి



ప్రసంగిస్తున్న నాదెండ్ల మనోహర్, వేదికపై ఆలపాటి రాజేంద్రప్రసాద్, పెమ్మసాని రత్నశ్రీ, రామకృష్ణ తదితరులు

- తెనాలిని వ్యాపార రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దుకుందాం
- ఆర్యవైశ్య నేతల ఆత్మీయ సమావేశంలో నాదెండ్ల, ఆలపాటి
- సొంత ప్రజలకు మంచి చేయాలన్న సదుద్దేశంతో చంద్రశేఖర్ రాజకీయాల్లోకి వచ్చారు : డాక్టర్ పెమ్మసాని సతీమణి రత్నశ్రీ

తెనాలి(మారీసుపేట), ఏప్రిల్ 21: విజయవాడకు దీటుగా తెనాలి ప్రాంతాన్ని వ్యాపార రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దుకుందామని, రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల అభ్యర్థుల గెలుపు తెనాలి ప్రాంత అభివృద్ధికి మలుపు కానుందని జనసేన పీఏసీ చైర్మన్, ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని గౌతమ్ గ్రాండ్ హోటల్‌లో ఆర్యవైశ్యులతో బ్రేక్‌ఫాస్ట్ విత్ నాదెండ్ల, పెమ్మసాని కార్యక్రమాన్ని నిర్వహించారు. నాదెండ్ల మనోహర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి రత్నశ్రీ, బీజేపీ నాయకులు పాటి బండ్ల రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యాపారులపై అనేక ఆంక్షలు పెట్టి వారిని మానసికంగా ఎంతో ఇబ్బందులకు గురిచేశారని వ్యాపారులకు గతంలో ఎన్నడూ లేని విధంగా టాక్సులు పేరుతో వేధింపులు తప్పలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యాపారులందరికీ మంచి జరిగేలా పాలన చేస్తామన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో గత ఐదేళ్లలో వ్యాపారులపై గతంలో ఎన్నడూ లేని విధంగా వత్తిళ్ళు పెరిగాయని, షాపుల్లో చోరీలు జరిగినా కనీసం వాటిని రికవరీ చేసి వ్యాపారులకు అప్పగించిన దాఖలాలు కూడా లేవని ఆరోపించారు. తెనాలి ప్రాంతంలో వ్యాపారాలు గతంలో ప్రశాంత వాతావరణంలో జరిపేవారన్నారు. తెనాలి ప్రాంతంలో ఆర్యవైశ్య సోదరులపై జరిగిన దాడులను అందరూ గుర్తు చేసుకోవాలన్నారు. దాడుల సంస్కృతి గతంలో తెనాలి ప్రాంతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వివాదాలకు దూరంగా ఉండే ఆర్యవైశ్యులపై కూడా దాడులకు వెనుకాడలేదంటే ఇంతకన్నా దుర్మార్గపు పాలన మరొకటి ఉంటుందో లేదో మీరే ఆలోచించుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు అండగా ఉంటే ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకొని తెనాలిలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుకుందామని పిలుపునిచ్చారు.


రత్నశ్రీ


ఆలపాటి రాజేంద్రప్రసాద్

గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి రత్నశ్రీ మాట్లాడుతూ తన భర్త పెమ్మసాని చంద్రశేఖర్ సొంత గడ్డపై ప్రజలకు మంచి చేయాలన్న సదుద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చారని చెప్పారు. ఎక్కడా కూడా కుల, మత తారతమ్యం లేకుండా అందరికీ మంచి జరిగేలా ఆయన పాలన చేయనున్నారని తెలిపారు. ఆర్యవైశ్య సోదరులందరికీ వ్యాపార రంగంలో మరింతగా ముందుకు నడిచేలా ప్రోత్సహించేందుకు పెమ్మసాని ఎక్కడా వెనుకాడబోరని రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదే విధంగా గతంలో స్పీకర్‌గా పనిచేసిన సమయంలో నాదెండ్ల మనోహర్ తెనాలి ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఆయన వంటి నాయకుడు తిరిగి అధికారంలోకి వస్తే తెనాలి రూపురేఖలు మారిపోయి మరింత అభివృద్ధి జరుగుతుందని ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్‌ను గాజు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తిచేశారు.

తొలుత వేదపండితులు ఆశీస్సులు అందించగా ఆర్యవైశ్య సంఘం తరుపున శ్రీరాం రాజేష్, రమేష్, ఆర్. కోటేశ్వరావు, శ్రీరాం ప్రకాశరావులు అతిథులను దుశ్శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో చిగురుపాటి శ్రీనివాసరావు, డాక్టర్ శారద, ఎండీ. ఖుద్దుస్, ఘట్టమనేని రామకృష్ణ, కేసన కోటేశ్వరావు, పెండ్యాల వెంకట్రావు, సుబ్బారావు, ఇస్మాయిల్, హరిదాసు గౌరి, ఆర్యవైశ్య నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు.


సమావేశంలో పాల్గొన్న ఆర్యవైశ్యసంఘ సభ్యులు, కూటమి పార్టీల శ్రేణులు



రూపెనగుంట్లలో ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, శౌరయ్య తదితరులు

పేదరిక నిర్మూలనే కూటమి లక్ష్యం

- కన్నా లక్ష్మీనారాయణ, లావు శ్రీకృష్ణదేవరాయలు
- రూపెనగుండ్లలో ఎన్నికల ప్రచారం..రోడ్ షో
- ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు

నకరికల్లు, ఏప్రిల్ 21 : పేదరికం లేని సమాజాన్ని నిర్మించటమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి లక్ష్యమని సత్తెనపల్లి నియోజక వర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం రాత్రి మండలం లోని రూపెనగుంట్ల గ్రామంలో కన్నా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. మహిళలు హారతులతో కన్నాకు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని వీధులంతా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక ప్రభుత్వానికి చరమ గీతం పాడాలని, వైసీపీని, జగన్‌ను ఇంటికి పంపాలన్నారు. ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా దుర్మార్గపు పాలనకు చరమగీత పాడాలని కన్నా పిలుపు నిచ్చారు. 22న సత్తెనపల్లిలో తన నామినేషన్ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని కోరారు.



ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అమలు కావాలంటే టీడీపీ జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పల్నాటి సమగ్రాభివృద్ధికి తాను కృషి చేస్తానని తెలిపారు. గోదావరి - పెన్నా నదుల అనుసంధానం, ఇండో ఇజ్రాయేలు ప్రాజెక్టు, పోలవరం పూర్తి, రాజధాని నిర్మాణం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ప్రజలపై పన్నులభారం లేని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలంతా కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు పలుకుతున్నారన్నారు. రూపెనగుంట్లలో 25 కుటుంబాల వరకు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో తొండపి వెంకటరావు, కంచేటి శేషయ్య, పూర్ణయ్య, బ్రహ్మయ్య, సుబ్బారావు, బద్దుల హరిబాబు, సూదులగుంట్ల పెద్దబ్బాయి, కంచేటి కోటయ్య, కోడెల శ్రీను, మునగాల సోదరులు పలువురు పార్టీలో చేరారు. టీడీపీ ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య సభాధ్యత వహించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కొనికినేని రామకోటేశ్వరరావు, షైనీడీశివన్నారాయణ, కొనికినేని వెంకట అప్పయ్య, దార్ల మునలయ్య, కటికల పుల్లయ్య, దూదేకుల హుస్సేన్‌బీ, సాగి కోటేశ్వరరావు, మొక్కపాటి రామచంద్రరరావు, వీరవల్లి నరసింహారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నా సమక్షంలో టీడీపీలో చేరికలు

సత్తెనపల్లి నియోజక వర్గంలోని నకరికల్లు మండలంలో టీడీపీలో చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టీడీపీ యువనేత డాక్టర్ సింగరాజు సాయికృష్ణ ఆధ్వర్యంలో రాజుపాలెం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పూల ధన్వంతరి, పల్నాడు జిల్లా బత్రాజుల సంఘం యువజన అధ్యక్షుడు రాళ్ళబండి పుల్లంరాజులు టీడీపీలో చేరారు. వారికి కన్నా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.


కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టీడీపీలో చేరిన రాజుపాలెం మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పూల ధన్వంతరి, తదితరులు

గుర్తు తెలియని మహిళ మృతి

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 21: ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ గుర్తు తెలియని మహిళ మృతిచెందిన సంఘటన ఆదివారం పట్టణంలో చోటు చేసుకుంది. నరసరావుపేట మొదటి పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రెండు రోజుల క్రితం పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల కేర్ పబ్లిక్ స్కూల్ వద్ద ఓ 50 సంవత్సరాల గుర్తుతెలియని మహిళ అనారోగ్యంతో పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. అనంతరం ఆ ప్రాంతంలోని చుట్టుపక్కల వారు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న 108 వైద్య సిబ్బంది చికిత్స నిమిత్తం ఆ మహిళను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారన్నారు. రెండు రోజులపాటు చికిత్స పొందిన ఆ మహిళ ఆదివారం మృతి చెందింది. ఆస్పత్రి అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. ఆమె ఊరు, పేరు తెలియ లేదని, ఆచూకీ తెలిసిన వారు నరసరావుపేట పట్టణ వన్ టౌన్ సీఐని సంప్రదించాలని కోరారు.

జగన్‌రెడ్డి దెబ్బకి పరిశ్రమలన్నీ పరార్

- 1587వ రోజుకు రాజధాని రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఏప్రిల్ 21: సీఎం జగన్‌రెడ్డి దెబ్బకి రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలన్నీ పరారైయ్యాయని రాజధాని అమరావతికి 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు, ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న నిరసన దీక్షలు, ఆందోనలు ఆదివారం నాటికి 1587వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మహిళలు, రైతులు మాట్లాడుతూ, అమరావతిని నిర్వీర్యం చేయటంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశారన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు కల్పించే రాజధాని అమరావతిలోని ఎలక్ట్రికల్ సిటీ ప్రాంతంలో బయట వారి ఇళ్ల స్థలాలలు అంటూ ఆర్-5జోన్‌ను జగన్‌రెడ్డి క్రియేట్ చేశాడన్నారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను నిర్వీర్యం చేయటానికి అనేక కుట్రలు పన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి ,జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలలో రైతుల నిరసనలు కొనసాగుతున్నాయి.


బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు

వైసీపీ పూర్తిగా ఖాళీ కాబోతుంది..

- టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారునాయక్

గుంటూరు, ఏప్రిల్ 21 : ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ఖాళీ కాబోతోందని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్ జోస్యం చెప్పారు. ఈ దుర్మార్గాపు జగన్ రెడ్డి పాలనలో మోసపూరిత హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో అక్రమాలు, దౌర్జన్యాలు, అవినీతిలో ఆంధ్రప్రదేశ్‌ను మొట్టమొదటి స్థానానికి తీసుకెళ్లిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. అన్ని రాష్ట్రాలలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత సైకో ముఖ్యమంత్రిదేనన్నారు. గిరిజనుల 16 సంక్షేమ పథకాలు, దళితుల 27 సంక్షేమ పథకాలు రద్దు చేసిన రద్దుల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. అదేవిధంగా ఈ రాష్ట్రంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాయ మాటలు చెప్పి నిరుద్యోగుల జీవితాలతో అడుకున్న దుర్మార్గుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. లక్ష బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని నోటికి వచ్చిన మాటలు చెప్పి గిరిజనులను గంజాయి సాగుకి పరిమితం చేసిన ప్రభుత్వం ఈ వైసిపి ప్రభుత్వం, పనిచేస్తారని పట్టం కడితే తాడేపల్లికే పరిమితం అయ్యారు, కులాల మతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజాస్వామ్యాన్ని కుని చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రిది. ఇదంతా గమనించిన ప్రజలను ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటూన్నారు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని ప్రజలు నిర్ణయించుకున్నారు, రోజురోజుకు ప్రజల మద్దతు పెరుగుతుంటే వైసిపి ఖాళీ అవ్వడం ఖాయమని అన్నారు.



ఉద్యోగావకాశాలు

- బియ్యం షాపులో పనిచేయుటకు హెల్పర్స్ & గుమాస్తా కావలెను (యువకులు), జీతం : 13000/- అడ్రస్: వెంకట సీతావరలక్ష్మీ ట్రేడర్స్ Opp. స్టాల్ గరల్స్ హైస్కూల్, నగరంపాలెం, గుంటూరు. AJG-184933
- నరసరావుపేటలో కార్ & బైక్ వాటర్ సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు కావలెను. జీతం : 10000/- నుండి 15000/-లు సంప్ర॥ 9912497591, 99124 72139. AJG-184187
- Wanted Staff KFC రెస్టారెంట్ గుంటూరు కావలెను అర్హత : 18సం.లు ఉండాలి 10వ తరగతి పూర్తి చేయాలి. SALARY: HOURLY BASEShift Wise Time: 9AM to 3PM Contact : 8309288080/ 9398563614. AJG-191053
- రిసెప్షనిస్ట్ కమ్ ఆఫీసు అసిస్టెంట్ కావలెను. బికాం డిగ్రీ, 3సం॥లు అనుభవం, తెలుగు, ఇంగ్లీష్ బాషలపై పరిజ్ఞానం, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, ఆసక్తి గల వారు రెజ్యూములను hoadvtjob@gmail.com కు పంపగలరు. KC-53
- సెక్యూరిటీగార్డ్స్ గుంటూరు జిల్లా, అంకిరెడ్డి పాలెం దగ్గరలో పనిచేయుటకు. ఆటోనగర్ దగ్గరలో హాస్పిటల్‌లో పనిచేయుటకు ఆయాలు, వార్డ్ బాయ్స్, సూపర్‌వైజర్ కావలెను. మంచి జీతం. ఫోన్ : 9030330666. SAAA-727

PLOT FOR SALE

- గుంటూరు సిటీ పరిధిలో 200 నుండి 2000 గజాలు వరకు క్లియర్ టైటిల్ ప్లాట్స్ తక్కువ ధరలో కొనదలచిన వారు సంప్ర॥ 9502168948. AAA-8829

స్థలం అమ్మకము


- గుంటూరు సిటీ AT అగ్రహారం 14వ లైన్ మెయిన్ రోడ్ దగ్గరలో 750 గజాల స్థలం అమ్మకానికి కలదు. సంప్రదించండి సెల్ : 9848478154. AJG-184930

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 99639 84109
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై కేసు


వైసీపీ అభ్యర్థి ఫోటోతో టీ గ్లాసు

చిలకలూరిపేట, ఏప్రిల్ 21: చిలకలూరిపేట పట్టణంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి ఆదివారం ఒకకేసు నమోదైంది. కోడ్ ఉల్లంఘిస్తున్నారంటూ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు అందటంతో మొబైల్ టీంలు కొన్ని టీ స్టాళ్ళ వద్ద తనిఖీ చేశారు. స్థానిక నరసరావుపేట సెంటర్‌లోని పాత వైసీపీ కార్యాలయంకు సమీపంలో ఒక టీస్టాల్‌లో చిలకలూరిపేట వైసీపీ అభ్యర్థి ఫోటో, పేరు తదితర వివరాలు ముద్రించిన పేపర్ టీ కప్పులను కనుగొన్నారు. టీ స్టాల్ నిర్వాహకుడిని పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. అక్కడ సుమారు వెయ్యికి పైగా టీ కప్పులను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


చినకాకాని గ్రామంలో ప్రచారం చేస్తున్న అమరావతి జేఏసీ ప్రతినిధులు

అమరావతి అభివృద్ధికే ఓటు వేయండి

మంగళగిరి, ఏప్రిల్ 21: రాష్ట్రాన్ని, అమరావతి రాజధానిని అభివృద్ధి చేయగల సమర్థుడైన నాయకుడికే రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లువేసి గెలిపించాలని అమరావతి జేఏసీ ప్రతినిధులు కోరారు. ఈమేరకు అమరావతి జేఏసీ సమన్వయ కమిటీ ప్రతినిధులు ఆదివారం మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. జేఏసీ నేతలు మాట్లాడుతూ ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే వారిపట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండా లని కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసిన నేతలను కాకుండా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయగలిగిన అనుభవ జ్ఞులను ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పలు రైళ్ల రద్దు, దారి మళ్లింపు

గుంటూరు, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కాజీపేట-కొండపల్లి మధ్యన మూడో రైలుమార్గం పనుల కారణంగా పలు రైళ్లని రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో సీహెచ్ రాకేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు .07637 తిరుపతి - సాయినగర్ షిర్డి ప్రత్యేక రైలు ఈనెల28, మే5, 19, నెంబరు. 07638 సాయినగర్ షిర్డి - తిరుపతి రైలు ఈనెల 29, మే6,20 తేదీల్లో రద్దు చేశామన్నారు. నెంబరు. 18519 విశాఖపట్టణం - ముంబై, నెంబరు. 18520 ముంబై - విశాఖపట్టణం రైళ్లను ఈ నెల 28, మే 9, 15, 21 తేదీల్లో గుంటూరు,నడికుడి, పగిడిపల్లి మార్గంలో మళ్లించడం జరుగుతుందన్నారు. నెంబరు. 18045 షాలిమార్ - హైదరాబాద్ ఈనెల మే 2,3 ,8,9,20, 21 తేదీల్లో, నెంబరు. 18046 హైదరాబాద్- షాలిమార్ రైలు మే 3,4,9,10,21,22 తేదీల్లో, నెంబరు. 17224 సికింద్రాబాద్ - షాలిమార్ మే 21న, నెంబరు. 17205 సాయినగర్ షిర్డి - కాకినాడ మే 21న, నెంబరు. 17206 కాకినాడ-సాయినగర్ షిర్డి మే 4, 22 తేదీల్లో గుంటూరు, పగిడిపల్లిమార్గంలో మళ్లిస్తామన్నారు. నెంబరు. 11019/ 11020 ముంబై-భువనేశ్వర్-ముంబై ఎక్స్‌ప్రెస్‌ని మే 2,3,8, 9,20,21, నెంబరు. 07225 సికింద్రాబాద్ - షాలిమార్ ఈ నెల 29, మే 6, 20, నెంబరు. 07226 షాలిమార్ - సికింద్రాబాద్ ఈ నెల 30, మే 7, 21, నెంబరు. 22849 షాలిమార్ - సికింద్రాబాద్ మే 8, నెంబరు. 22850 సికింద్రాబాద్ - షాలిమార్ మే 10న గుంటూరు, పగిడిపల్లి మార్గంలో మళ్లిస్తామన్నారు. నెంబరు. 18112 యశ్వంత్‌పూర్ - టాటానగర్ రైలుని మే 5, 19 తేదీల్లో విజయవాడ, గుంటూరు, నంద్యాల మార్గంలో మళ్లిస్తామన్నారు. మే 10 నుంచి 15వ తేదీ మధ్యన ఇంటర్‌సిటీ, గోల్కొండ ఎక్స్‌ప్రెస్ లకు మదిరలో నిలుపుదల తొలగించడం జరుగుతుందన్నారు.

23న తెనాలిలో షర్మిల బహిరంగ సభ

తెనాలి అర్బన్, ఏప్రిల్ 21 : ఏపీ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల బహిరంగ ఈ నెల 23న తెనాలి మార్కెట్ సెంటర్‌లో జరుగుతుందని జిల్లా పార్టీ అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు చెప్పారు. మారీసుపేట కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. నియోజకవర్గ పార్టీ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు, పొన్నూరు శశి, కర్లపూడి బుల్లియ్య, సిద్దెల రామకృష్ణ, పున్నారావు, ప్రసాద్, శివకుమార్, కోటేశ్వరరావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ వద్ద వెండి స్వాధీనం

తెనాలి రూరల్, ఏప్రిల్ 21: ఎటువంటి అనుమతులతో కూడిన బిల్లులు లేకుండా ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న వెండిని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు. శనివారం రాత్రి సమయంలో నందివెలుగు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీల్లో భాగంగా విజయవాడ నుండి తెనాలి వస్తున్న ఆర్టీసీ బస్సులో తనిఖీలు నిర్వహించగా ఓ వ్యక్తి వద్ద దాదాపుగా ఆరున్నర కేజీల వెండి లభ్యమైందన్నారు. వాటికి సంబంధించిన ఎటువంటి బిల్లులు చూపకపోవడంతో ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్‌చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ రూ.50వేలుకు మించి తీసుకువస్తే తప్పనిసరిగా అందుకు సంబంధించిన బిల్లులు ఉండాలని లేకుంటే సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ పేర్కొన్నారు.

ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థుల మృతి

- తూబాడు ముస్లిం కాలనీలో విషాదం


సిద్దిక్, అక్తార్‌ల మృతదేహాలు

నాదెండ్ల, ఏప్రిల్ 21: కాలువలో ఈతకు వెళ్ళిన ఇద్దరు విద్యార్థులు ఆదివారం మృతి చెందటంతో మండలంలోని తూబాడు గ్రామంలో ఆదివారం విషాదం నెలకుంది. తూబాడు - చిరుమామిళ్ళ గ్రామాల మధ్యగల పెద నందిపాడు బ్రాంచ్ కెనాల్‌లో ఈ ఘటన జరిగింది. తూబాడు గ్రామం లోని ముస్లిం కాలనీకి చెందిన షేక్ అబూబాకర్ సిద్దిక్(13), షేక్ అక్తార్(13)లు ఈ ఘటనలో మృతి చెందారు. ఆదివారం సెలవు దినం కావటంతో కాలనీకి చెందిన సుమారు 20 మంది పీబీసీ కెనాల్‌లో ఈతకు వెళ్ళారు. ఈత కొడుతున్న సమయంలో నలుగురు విద్యార్థులు నీటి సుడిగుండంలో పడి గల్లంతవ్వగా అక్కడే ఉన్న పెద్దలు ఇద్దరిని రక్షించారు. అబూబాకర్ సిద్దిక్, షేక్ అక్తార్‌లను కొన ఊపిరితో ఉండగా చిలకలూరిపేటలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందారని తెలిపారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

అగ్నిప్రమాదంలో దుకాణ సముదాయం దగ్ధం

- గ్యాస్ సిలిండర్ పేలి మంటలు
- రూ.4 లక్షల ఆస్తి నష్టం


దగ్ధమవుతున్న దుకాణ సముదాయం

యడ్లపాడు, ఏప్రిల్ 21: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని చిల్లరకొట్లు సముదాయం దగ్ధమైన ఘటన మండలంలోని వంకాయలపాడు గ్రామపరిధిలో చోటుచేసుకుంది. మైదవోలు గ్రామానికి చెందిన కొండా బాబు 16వ నంబరు జాతీయరహదారి సర్వీసు రోడ్డు ప్రక్కన వంకాయలపాడు పరిధిలో వ్యాపారం చేస్తున్నాడు. దుకాణ సముదాయానికి ఆనుకుని వెనుకగా ఉన్న జామాయిల్ తోటకు ఆదివారం మధ్యాహ్నం నిప్పంటుకుని మంటలు క్రమంగా దుకాణ సముదాయాన్ని తాకాయి. దుకాణంలోని గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు మరింత ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. స్థానికులు అందించిన సమాచారంతో చిలకలూరిపేట అగ్నిమాపక సిబ్బంది ప్రమాద ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే దుకాణంతోపాటు అందులోని సామాన్లు, పచ్చకాయలు, షోడా మెషిన్ దగ్ధమయ్యాయి. సుమారు రూ.4లక్షలకు పైగా ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. అంతేగాకుండా జామాయిల్ తోట కూడా పాక్షికంగా దగ్ధమైంది.


డాక్టర్ సుజాత, కే శివశంకర్‌లను సత్కరిస్తున్న సామినేని, పాలకవర్గ సభ్యులు

కమ్మజన సేవాసమితి సేవలు అభినందనీయం

- ప్రముఖ వైద్యులు గోగినేని సుజాత, ప్రవాసాంధ్రులు కే శివశంకర్
- నూతన భవన సముదాయానికి రూ.25 లక్షల విరాళం

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 21: ప్రతిభ కలిగిన విద్యార్థులకు అండగా నిలుస్తున్న కమ్మసేవ సమితి సేవలు అభినందనీయమని సిద్ధార్థ మెడికల్ కళాశాల, విజయవాడకు చెందిన ప్రముఖ పల్మనాలజిస్ట్ గోగినేని సుజాత, ప్రవాసాంధ్రులు, వ్యాపారవేత్త కనకమేడల శివశంకర్ కొనియాడారు. జేకేసీ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న వసతి గృహానికి వారు రూ.25 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఆదివారం, ఈచెక్కును సమితి అధ్యక్షులు సామినేని కోటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులకు అందజేశారు. అనంతరం సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ నూతన సముదాయంలో ఏర్పాటు చేస్తున్న డిజిటల్ లైబ్రరీకి కావల్సిన కంప్యూటర్లు, ఆన్‌లైన్ కోర్సులు కోసం ఈ నిధులు ఖర్చుపెడుతున్నట్టు వివరించారు. గతంలో దాతలు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఉపకార వేతనాలు పంపిణీ చేసినట్టు గుర్తుచేశారు. శివశంకర్ మాట్లాడుతూ న్యూజెర్సీలో ఉన్న ప్రవాసాంధ్రులను సమావేశ పరిచి సమితి సేవల గురించి వివరించి, వారి నుంచి విరాళాల్ని సేకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం దాతలను పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వడ్లమూడి నాగేంద్రం, సంయుక్త కార్యదర్శి గుంటుపల్లి కోటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు ఘంటా పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

వడ దెబ్బకు కార్మికుడి మృతి


తిరుమలరావు మృతదేహం

క్రోసూరు, ఏప్రిల్ 21 : వడదెబ్బకు గురై భవన నిర్మాణ కార్మికుడు మరణించిన ఘటన పల్నాడుజిల్లా క్రోసూరు మండలంలోని బయ్యవరంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. రాయి తిరుమలరావు(38) టాపీ పని చేసేందుకు అమరావతి నుంచి వస్తున్నాడని, మధ్యాహ్నం పనిచేస్తూనే ఒక్కసారిగా కుప్పకూలి పోయి మరణించాడని తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామం అమరావతికి తరలించారు. దీనికి సంబంధించి ఎవ్వరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.97
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	130, 139,150
చికెన్ విత్ స్కిన్	248.00
చికెన్ స్కిన్ లెస్	258.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

ఆదర్శవంతంగా రేపల్లెను తీర్చిదిద్దుతా

● ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె, ఏప్రిల్ 21: తీరప్రాంత ప్రజలు నాపై చూపించే ప్రేమ అభిమానం మరువరానిదని వారు కోరుకునే విధంగా జిల్లాలోనే ఆదర్శవంత రేపల్లె నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చేతుల మీదగా బీఫామ్‌ను అనగాని సత్యప్రసాద్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు నియోజకవర్గ ప్రజలు నాకు అండగా నిలిచి గెలుపునకు కృషి చేశారని వారి ఆదరాభిమానం ఎన్నటికి మరువనిదని అన్నారు. ఇప్పటికి టీడీపీ నుంచి నాలుగుసార్లు బీఫామ్ అందుకున్నానని 2009లో ఓటమి పాలైన 2014, 2019లో ప్రజలు అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానన్నారు. వైసీపీ కుటిల రాజకీయాలకు ప్రజలు మోసపోవద్దని రానున్నది టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ప్రభుత్వమేనన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు అండగా ఉండి నా గెలుపునకు కృషి చేయాలని వారు కోరారు.

టీడీపీలో చేరిన నల్లమోతువారిపాలెం యువత

కర్లపాలెం, ఏప్రిల్ 21 : కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామానికి చెందిన యువత ఆదివారం పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. యువ నాయకుడు సూరినేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ కండువాలు కప్పి ఆహ్వానించారు. తెలుగుదేశం విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, బాపట్లలో నరేంద్రవర్మ గెలుపే తమ ధ్యేయమని వారు పేర్కొన్నారు. సూరినేని మురళీకృష్ణతోపాటు కుంటా కృష్ణమూర్తి, తోట శ్రీనివాసరావు, తాండ్ర శ్రీనివాసరావు, గుర్రాల అప్పారావు, బీసాబత్తిన గణేష్, ఇక్కుర్తి నాగాంజనేయులు, మర్రి కాటంరాజు, సోమ సాంబయ్య, తోట వెంకటేశ్వరరావు, తోట వంశీ, దొడ్డక రాజు, తోట వెంకయ్య, బందారు చంద్రయ్య, రాసూరి భావన్నారాయణ, రాసూరి వెంకటేశ్వర్లు, చేవూరి పాండు రంగారావు, రావూరి శ్రీనివాసరావు, మాడా రాంబాబు, పులి బ్రహ్మయ్య, రాసూరి బ్రహ్మయ్య, తలపల వెంకటేష్, దొడ్డక హేమంత్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి, మాడా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామానికి చెందిన యువతకు కండువాలు కప్పిపార్టీలోకి చేర్చుకుంటున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

వేగేశన, తెన్నేటిలను అఖండ మెజార్టీతో గెలిపించాలి

● హరికుమారి, ఎంపీ కుటుంబ సభ్యుల ఎన్నికల ప్రచారం

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 21 : అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ బలపరిచి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌లను ఆఖండ మెజార్టీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్రవర్మ సతీమణి వేగేశన హరికుమారి, ఎంపీ కుటుంబ సభ్యులు ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని పిట్టువారిపాలెం గ్రామపంచాయతీలోని వివిధ గ్రామాలలో ఆదివారం మండల, గ్రామ టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలతో కలిసి వేగేశన హరికుమారి, ఎంపీ కుటుంబ సభ్యులు ఇంటింటికెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మేనిఫెస్టో కరపత్రాల అందజేశారు. రానున్న ఎన్నికలలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన వేగేశన నరేంద్రవర్మను, ఎంపీ అభ్యర్థి అయిన తెన్నేటి కృష్ణప్రసాద్‌లను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తొలుత వివిధ ఆలయాలలో వేగేశన హరికుమారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎండిఅఫ్జల్, తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, పిట్టువారిపాలెం గ్రామ అధ్యక్షులు పిట్టు శివాజిరెడ్డి, పిట్టలవానిపాలెం మండల ప్రధాన కార్యదర్శి పిట్టు సాయిబాబారెడ్డి, బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఖాసిం, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మండల, గ్రామ నాయకులు, ఖాజీపాలెం యువ నాయులు కొత్తపల్లి పృధ్వీరాజు, ఖాజీపాలెం గ్రామ అధ్యక్షులు దండు శ్రీనివాసరాజు, ఖాజీపాలెం గ్రామ మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, ఖాజీపాలెం మాజీ సర్పంచ్ మంతెన శ్రీదేవి కృష్ణమూర్తిరాజు, సీనియర్ నాయకులు ఎల్.వెంకటపతిరాజు, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలు కనుమూరి సాంబమూర్తిరాజు, కర్లపాలెం మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ బాషా, మోదుగుల శంకరరెడ్డి, చందోలు గ్రామ టీడీపీ యువనాయకులు సయ్యద్ నిజాం, చందోలు గ్రామ టీడీపీ అధ్యక్షుడు మహ్మద్ రజాక్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వేగేశన హరికుమారి, ఎంపీకుటుంబ సభ్యులు

బైక్‌ర్యాలీ నిర్వహించిన శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ సభ్యులు

బాపట్ల, ఏప్రిల్ 21 : పట్టణంలోని రథంబజారులో శ్రీ సీతారాముల ఉత్సవ కమిటీవారు నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కమిటీ సభ్యులు శ్రీరాముని జెండాలు పట్టుకొని జై శ్రీరామ్ అంటూ నినదిస్తూ ర్యాలీ చేశారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

శ్రీసీతారామ మందిరాల వద్ద అన్నదానం

కర్లపాలెం, ఏప్రిల్ 21 : మండలంలోని పలు గ్రామాలలో ఉన్న శ్రీ సీతారామ ఆలయాల వద్ద ఆదివారం వందలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. కర్లపాలెంలోని తెలగపాలెం వద్ద, చింతాయపాలెంలోని తూర్పుపాలెంలో శ్రీసీతారామమందిరం వద్ద వందలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. పలు రామాలయాల వద్ద నవమి వేడుకలు అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



కర్లపాలెంలోని శ్రీ సీతారామ ఆలయంలో భక్తులకు అన్నదానం చేస్తున్న చిత్రం

యాజలిలో కోన వెంకట్ ప్రచారం

కర్లపాలెం, ఏప్రిల్ 21 : మండలంలోని యాజలి గ్రామంలో బాపట్ల నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే కోన రఘుపతి గెలుపు కొరకు ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ మండలంలోని యాజలి గ్రామంలో ఆదివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. వీరి వెంట ఎంపీపీ యారం వనజ, సర్పంచ్ భానుప్రసాద్, యల్లావుల ఏడుకొండలు, చిక్కాల సాగర్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మతో ప్రచారంలో పార్టీశ్రేణులు



ప్రజలకు అభివాదం చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ

కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం

● ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ



ప్రచారం రథంపై నుంచి మాట్లాడుతున్న వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, ఏప్రిల్ 21 : రానున్న ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసి పని చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీశ్రేణులతో కలిసి ఆదివారం సాయంత్రం బాపట్ల పట్టణంలోని 10, 11, 12, 14 వార్డులలో ఆయన పర్యటించారు. ప్రజలకు అభివాదం చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గెలిచిన వెంటనే పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించి డ్రైనేజి వ్యవస్థ ప్రక్షాళన చేస్తానని చెప్పారు. దోమల నివారణ, వీధిదీపాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమేనని, చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే చంద్రన్న లక్ష్యమన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. పెన్షన్‌లు నాలుగు వేల రూపాయలకు పెంచి ఇవ్వటమేకాకుండా బిడ్డల చదువుకు ప్రతి ఒక్కరికి రూ.15 వేల చొప్పున ఇస్తామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతోపాటు, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్‌లు ఉచితంగా ఇస్తామన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఆడపడుచుకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం, రైతులకు ఏటా రూ.20 వేలు పంటసాయం అందిస్తామన్నారు. సూపర్‌సిక్స్‌తోపాటు లోకల్ మేనిఫెస్టోతో బాపట్ల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తనతోపాటు ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ఫరీద్, సూరగాని శేఖర్, శీలం శ్రీనివాసరావు, విన్నకోట వీరయ్యానాయుడు, గేరా చార్లెస్, పసుమర్తి యలమంద, యోనా, గుడిపాటి దాసు, వేమవరపు విజయ్, చేజర్ల సతీష్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వేగేశన పూజలు

బాపట్ల, ఏప్రిల్ 21 : పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బీఫారం ఉంచి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పూజలు చేయించారు. పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ముందుగా ఇక్కడ పూజలు చేస్తే విజయం వరిస్తుందనేది ఆనవాయితీగా వస్తున్నది. పూజా కార్యక్రమంలో నరేంద్రవర్మతోపాటు ఆయన భార్య హరికుమారి, కుమారుడు వేగేశన రాకేష్‌వర్మ తదితరులు ఉన్నారు.



శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో బీ ఫారం ఉంచి పూజలు చేసి ఆశీర్వచనాలు అందుకుంటున్న వేగేశన నరేంద్రవర్మ దంపతులు, కుటుంబ సభ్యులు

రైల్వేస్టేషన్ ప్రాంగణంలో చెట్లు దగ్ధం

బాపట్ల, ఏప్రిల్ 21 : పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రాత్రి ఒక్కసారిగా చెట్లు దగ్ధమయ్యాయి. చెట్ల పక్కనే ఉన్న వ్యర్థాలకు నిప్పు అంటుకొని చెట్లకు వ్యాపించి దగ్ధం కావటంతో స్థానికులు గుర్తించి అగ్నిమాపకాధికారులకు, రైల్వే అధికారులకు సమాచారం అందించారు. అగ్నిమాపకాధికారి వై.వెంకటేశ్వరరావు సిబ్బందితో కలిసి మంటలు ఆర్పి ప్రమాదం నివారించారు. పక్కనే ఉన్న టింబర్ డిపోల వారు వ్యర్థాలు తీసుకొచ్చి పోయటం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలే వేసవి పగటి సమయం అయితే ప్రమాదం పెద్ద ఎత్తున జరిగి ఉండేదని, దీనిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గ్యాస్ లీక్‌తో గృహం దగ్ధం

కర్లపాలెం, ఏప్రిల్ 21 : మండలంలోని పేరలి పంచాయతీ మల్లెల వారిపాలెం గ్రామానికి చెందిన మల్లెల సత్యం గృహంలో గ్యాస్ లీక్ అయి ప్రమాదవశాత్తు గృహం కాలిపోయిందని అగ్నిమాపకశాఖాధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. గృహానికి మంటలు వ్యాపించటంతో సమాచారం తెలియగానే బాపట్లలో అగ్నిమాపక శకటం వెళ్ళగా చీరాలకు సమాచారం అందించటంతో ఏడీఎఫ్‌వో రామకృష్ణ, ఎల్‌ఎఫ్ మురళీ సిబ్బందితో కలిసి దగ్ధమౌతున్న గృహంలో మంటలను ఆర్పివేశారని వెంకటేశ్వరరావు వివరించారు. రూ.75 వేల నష్టం వాటిల్లిందని అగ్నిమాపకశాఖాధికారి తెలిపారు.



పేరలిలో దగ్ధమైన గృహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై జనార్దన్

అగ్ని ప్రమాద బాధితురాలికి ఆర్థిక సాయం

అమృతలూరు, ఏప్రిల్ 21: అమృతలూరులోని ఉత్తర ఎస్సీ కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలిపోయిన బాధితురాలి కి ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు. గ్రామానికి చెందిన దేవరకొండ వెంకట్రావు జ్ఞాపకార్థం కుమారుడు గ్రామ సర్పంచ్ దేవరకొండ రాము ఆర్థిక సాయంతో నన్నేపాగ లక్ష్మీకి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాత కు కృతజ్ఞతలు తెలిపారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ రాము

జంపని హైస్కూల్లో ఒకేషనల్ కోర్సులు

వేమూరు, ఏప్రిల్ 21 : మండలంలోని జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-2025 విద్యాసంవత్సరంలో ఒకేషనల్ కోర్సులు ప్రారంభించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు నరసింహస్వామి తెలిపారు. సర్వశిక్షా అభియాన్ ద్వారా నియోజకవర్గ పరిధిలో జంపని హైస్కూల్‌కు ఒకేషనల్ కోర్సులు ఏర్పాటు చేశారన్నారు. 9, 10 తరగతుల విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్, ఆటో మెకానికల్ కోర్సులను అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల విద్యార్థులు వినియోగించుకోవాలని ఆ సందర్భంగా ఆయన కోరారు.

బోండా ఉమపై వైసీపీ కుట్ర

భట్టిప్రోలు, ఏప్రిల్ 21 : జగన్ డైరెక్షన్‌లో బోండా ఉమపై కుట్ర జరుగుతుందని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులకరాయి కేసులో విజయవాడ మాజీ ఎమ్మెల్యే బోండా ఉమ మీద తప్పుడు కేసులు నమోదు చేయడానికి సీఎం జగన్ డైరెక్షన్‌లో డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, విజయవాడ సీపీ కాంతిరాణాలు యాక్షన్ చేయడం సిగ్గు చేటన్నారు. గతంలో కోడికత్తి డ్రామా లాంటిదే గులకరాయి డ్రామాగా ఆయన అభివర్ణించారు. జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు కార్యకర్తల మీద కొన్ని వేల తప్పుడు కేసులు నమోదు చేయడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కాపు ద్రోహి జగన్‌ను ఎన్నికల్లో ఓడించి రాష్ట్రాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

నిజాయితీపరులను ఎన్నుకోవాలి

వేమూరు, ఏప్రిల్ 21: ప్రజల పక్షంగా పనిచేసే నిజాయితీ పరులను ఎన్నుకోవాలని జై భారత్ పార్టీ అభ్యర్థి దూరు భాగ్యరా జు తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వేమూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 22వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12గంటలకి జైభారత్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నారన్నారు.

వాహనాల తనిఖీ ముమ్మరం

కొల్లిపర, ఏప్రిల్ 21 : సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడటంతో పోలీసులు మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎస్ఐ రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ధనం, మద్యం ఆశ చూపి ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళిని తప్పని సరిగా పాటించాలన్నారు. వాహనదారులు తమ వెంట నగదు తీసుక్కెటపుడు నగదుకు సంబంధించిన వివరాలను, ఆధారాలను పోలీసులకు చూపాల్సి ఉంటుందన్నారు. తనిఖీ సమయంలో ఆధారాలు చూపకపోతే సంబంధిత వ్యక్తిపై కేసున మోదు చేసి నగదును, వాహనాన్ని సీజ్ చేయనున్నట్లు తెలిపారు. వాహన దారులు కూడా తనిఖీకి సహకరించాలన్నారు.

గ్రామీణ రహదారుల అభివృద్ధి విస్మరించిన వైసీపీ ప్రభుత్వం

● ప్రమాదభరితంగా మారిన రోడ్లు

● నీటి మూటలుగా మారిన మంత్రి హామీలు

కొల్లూరు, ఏప్రిల్ 21 : ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంపై ఆయా గ్రామాల ప్రజలు నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వేమూరు నియోజకవర్గంలో తమ ఓట్లతో గెలిచి మంత్రి పదవి కూడా చేపట్టిన వ్యక్తి గ్రామీణ ప్రాంత రహదారులను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని పెసర్లంక, పోతార్లంక, బొద్దులూరుపాడు, రావికంపాడు గ్రామాలకు వెళ్లే రహదారులపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని, వాటికి కనీస మరమ్మతులు చేయాలని పలుమార్లు మంత్రి నాగార్జున దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోకపోవడంతో నేటికి ఆ రహదారులు మరింత ప్రమాదభరితంగా మారాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. లంక గ్రామాల నుంచి దోనేపూడి, కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ప్రతిరోజు ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు వస్తుంటారు. వర్షాకాలంలో ఆయా రహదారులపై వర్షపు నీరు ఉండి ఎక్కడ గోతులు ఉన్నాయో తెలియక ప్రమాదాలకు గురైన సంఘటనలు కోకొల్లలు. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ మేరుగు నాగార్జున తాను గెలిచిన వెంటనే మొట్టమొదట దెబ్బతిన్న రహదారుల స్థానంలో నూతన రహదారులు ఏర్పాటు చేయిస్తానని హామీలు గుప్పించారు. గెలిచి మంత్రి పదవి చేపట్టినా ఆ రహదారులు ఊసే ఎత్తకపోవడంతో ప్రజలు విమర్శిస్తున్నారు.



దెబ్బతిని రాళ్లు లేచిన రావికంపాడు రహదారి



అధ్వానంగా పోతార్లంక రహదారి

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227
99854 02292

నేడు కూటమి అభ్యర్థి ఆనందబాబు నామినేషన్

● కొల్లూరు నుంచి భారీ ర్యాలీకి సన్నాహాలు

కొల్లూరు ఏప్రిల్ 21: నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థిగా నక్కా ఆనందబాబు సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మండల అధ్యక్షుడు ఘైనేని మురళీకృష్ణ ఆదివారం తెలి పారు. కార్యక్రమానికి గ్రామాల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు, కార్యకర్తలు ఉదయం 8గంటలకు కొల్లూరు కాలేజీ రోడ్డులోని టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకోవాలని అక్కడి నుం చి భారీ ర్యాలీతో వేమూరు ఎన్టీఆర్ పురవేదిక వద్దకు తరలి వెళ్లే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మురళీకృష్ణ కోరారు.

టీడీపీలో చేరిన 18 వైసీపీ కుటుంబాలు

చుండూరు ఏప్రిల్ 21 : చినగాదెలవర్రు వైసీపీకి చెందిన 18 కుటుంబాల వారు ఆదివారం గుంటూరులోని పార్టీ కార్యాలయం లో నక్కా ఆనందబాబు సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. గతంలో పొరపాటున తమ కుటుంబాలు వైసీపీకి ఓటు వేసి గెలిపించాయని, వైసీపీ నాయకులు దోపిడి ముఠాలుగా మారారని, గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదని, రైతులను మరింత కష్టాలకు గురి చేశారని అందుకనే అభివృద్ధికి సంక్షేమానికి మారుపేరైన తెలుగుదేశం పార్టీలో చేరి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పార్టీలో చేరిన కార్యకర్తలు తెలిపారు. నక్కా ఆనందబాబు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ, మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



తెలుగుదేశంలో చేరిన వైసీపీ కార్యకర్తలతో మాజీ మంత్రి ఆనందబాబు

మహిళలను ఆదుకునేందుకే సూపర్-6 పథకాలు

● రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమే

రేపల్లె, ఏప్రిల్ 21: మహిళలను ఆదుకునేందుకే చంద్రబాబునాయుడు సూపర్-6 పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే సోదరు డు అనగాని శివప్రసాద్ అన్నారు. ఆదివారం నిజాంపట్నం మం డలం బొర్రావారిపాలెంలో శంఖారావం కార్యక్రమంలో భాగంగా టీడీపీ ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత ఆర్థి క స్వావలంభన కోసం చంద్రబాబునాయుడు నిరంతరం పరితపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ళుగా నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ బిల్లులు విపరీతంగా పెరిగిపోవటంతో సామాన్యుల జీవనం దుర్భరంగా మారింది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార వైసీపీ ప్రజలను మరలా మోసం చేసేందుకు వలంటీర్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని కుటిల రాజకీయాలు చేసేందుకు పన్నాగాలు పన్నుతున్నారని ప్రజలు వారి మాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. రోజు రోజుకు రాష్ట్రంలో అవినీతి, అరాచకం పెరిగిపోయిందని, ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామంటూ ఆర్భాటం చేస్తూ ప్రజలకు రూపాయి ఇచ్చి జగన్ అండ్ కో రెండు వందలు దోచుకుతింటున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వం 2024లో అధికారంలోకి వస్తే ప్రజలంతా రోడ్డున పడేపరిస్థితి నెలకొందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే రూ.4వేలు పింఛన్ ఇంటికి వచ్చి అందించనున్నారని, దివ్యాంగులకు రూ.6వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇవ్వనుందన్నారు. ప్రజలంతా రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు మీఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాతా ఏడు కొండలు, బొర్రా సురేంద్ర, బొర్రా సాంబయ్య, శ్రీరాములు, రాఘవు లు, కేసన రామకృష్ణ, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, లక్ష్మయ్య, కామరాజుగడ్డ హైమా తదితరులు పాల్గొన్నారు.



బొర్రావారిపాలెం లో సూపర్-6 పథకాల గురించి వివరిస్తున్న టీడీపీ నాయకులు

రాజ్యలక్ష్మీ అమ్మవారికి వెండి చీర, జాకెట్ బహూకరణ

అమృతలూరు, ఏప్రిల్ 21: మండలపరిధిలోని కూచిపూడి శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలోని రాజ్యలక్ష్మీ అమ్మవారికి దాత వెండి చీర, జాకెట్ ను ఆదివారం బహూకరించా రు. గ్రామానికి చెందిన దాసర వెంకటరత్నం, సీతారావమ్మల జ్ఞాపకార్థం కుమారుడు వెంక ట్రావు, శివకుమారి దంపతులు రాజ్యలక్ష్మీ అమ్మవారికి రజిత పీఠసహిత చీర, జాకెట్‌ను ఆలయ అర్చకులకు అందించారు. ప్రత్యేక పూజ ల అనంతరం అమ్మవారికి అలంకరించారు. కార్యక్రమంలో ప్రకాష్, ఝరీప్రియ, సజ్జా సత్యనారా యణ, పద్మావతి, హేమచంద్ పాల్గొన్నారు.



రజిత పీఠసహిత చీర, జాకెట్ అలంకరణలో రాజ్యలక్ష్మీ అమ్మవారు

దేవస్థాన అర్చకుడు కనకసుందరశర్మ మృతి

భట్టిప్రోలు, ఏప్రిల్ 21: స్థానిక రథం సెంటర్లో గల భ్రమరాం బ మల్లేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకుడు దండిభొట్ల కనకసుందరశర్మ (75) ఆదివారం ఉదయం మృతి చెందారు. కనకసుందరశర్మ 5 దశాబ్దాలుగా మల్లేశ్వర స్వామి దేవస్థానంకు అర్చకుడిగా సేవలందించారు. వితలేశ్వరస్వామి దేవస్థానంకు కూడా అనువంశిక అర్చకుడిగా కూడా పని చేశారు. కనకసుందరశర్మ ఎంతో మంది శిష్యులను తయారు చేసి అర్చకులుగా తీర్చిదిద్దారు. గ్రామంలో ఏ పండుగ జరిగినా ఎలాంటి గ్రామోత్సవం జరిగినా సుందరశర్మ కుటుంబసభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. శర్మ మృతికి ఆయా దేవస్థానాల కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుం బసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దహన సం స్కారాలకు దేవస్థానం నిధుల నుంచి రూ.5 వేలు నగదును కుటుంబసభ్యులకు అందజేశారు. ఆయన మృతికి ట్రస్టీలు, పద్మశాలీయ సంఘీయులు, పలువురు గ్రామ పెద్దలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

ఘనంగా చిన్నారుల పట్టభద్రుల దినోత్సవం

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 21 : మండలంలోని చందోలు గ్రామంలోని అంగన్‌వాడి సెక్టార్‌లో చిన్నారుల పట్టభద్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాపట్ల సీడీపీవో శైలజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చందోలు అంగన్‌వాడీ సెక్టార్ సూపర్ వైజర్ ఎ.అరుణకుమారి అధ్యక్షత వహించారు. సీడీపీవో శైలజ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులకు ఒక వరమని ప్రభుత్వపరంగా ఎన్నో లక్షల రూపాయలు వెచ్చించి ప్లేస్కూల్‌గా ఏర్పాటు చేసి ప్రైవేట్ స్కూల్స్ కంటే వారికి ఎన్నిరెట్లు సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. ప్రాథమిక పాఠశాలలో చేరటానికి సిద్ధంగా ఉన్న చిన్నారులకు పట్టాలు, ప్రశంసపత్రాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త అతహర్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, షాజాద్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● కర్లపాలెం, ఏప్రిల్ 20 : మండలంలోని చింతాయపాలెం పరిధిలోని ఎస్టీకాలనీలలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు కార్యకర్త వి.పద్మావతి, సూపర్‌వైజర్ శేషుకుమారిలు 5 సంవత్సరాలు నిండిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



తెనాలి శ్రావణ్‌కుమార్ కార్యాలయం వద్ద తాటాకు పందిరి

- బీ ఫారాలు అందజేసి ఆశీర్వచనాలు
- అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన చంద్రబాబు
- ఉండవల్లిలోని తన నివాసంలో బీఫారాల పంపిణీ
- ఇక 20 రోజులే.. అలసత్వం తగదని అధినేత దిశానిర్దేశం

విజయీభవ



చంద్రబాబునాయుడు చేతుల మీదగా బీఫారం అందుకుంటున్న బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్



బీఫారం అందుకుంటున్న నక్కా ఆనందబాబు



బీఫారం అందుకుంటున్న అనగాని సత్యప్రసాద్



బీఫారం అందుకుంటున్న వేగేశన నరేంద్రవర్మ



బీఫారం అందుకుంటున్న గొట్టిపాటి రవికుమార్



బీఫారం అందుకుంటున్న కొండయ్య



బీఫారం అందుకుంటున్న ఏలూరి సాంబశివరావు

గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, ఏప్రిల్ 21 (ఆంధ్ర జ్యోతి): విజయీభవ.. గెలుపు నిస్సందేహంగా మనదే. ప్రచా రాలకు 20 రోజులే గడువు. అలసత్వం తగదు. రాష్ట్ర భవి ష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలివి. ఘన మైన విజయం సాధించాలి. కూటమి నేతలు సమన్వ యంతో పనిచేయాలి. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులను కలుపుకుని వెళ్లాలి. ఓటు బదిలీ వందశాతం జరగాలి.. అని టీడీ పీ అభ్యర్థులకు అధినేత చంద్రబాబు బీఫారాలు అంద జేసి దిశానిర్దేశం చేశారు. ఉండ వల్లిలోని తన నివాసంలో ఆదివారం జరిగిన కార్యక్రమం లో చంద్రబాబు గుంటూరు, నరసరావుపేట, బాపట్ల లోక్ సభ పరిధిలోని టీడీపీ-జన సేన- బీజేపీ కూటమి తరఫున పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థు లకు బీఫారాలను స్వయంగా అందజేసి ఆశీర్వచనాలు అంద జేశారు. రాష్ట్ర పునః నిర్మాణం కోసం కృషి చేయాలంటూ అభ్యర్థులందరి చేత అధినేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టాలని మార్గనిర్దేశం చేశారు. అన్ని వర్గాల్లో జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని దానిపై ప్రజలకు వివరించి కూటమి ప్రభుత్వ అవశ్యకతపై అవగాహన కల్పించాలని అభ్యర్థులకు సూచిం చారు. ఎన్నికల్లో గెలుపు దిశగా తీసుకోవాల్సిన ప్రణాళికలపై అభ్యర్థు లందరికీ సూచనలు చేశారు. అనంతరం ఆయా అభ్యర్థులు తమకు పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు అధినేతకు కృతజ్ఞతలు తెలిపారు.

- గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీచేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, మంగళగిరి అసెంబ్లీ స్థానంలో పోటీచేస్తున్న టీడీపీ జాతీ య ప్రధాన కార్యదర్శి లోకేశ్‌లకు చంద్రబాబు బీఫారాలు అంద జేశారు. ధూళిపాళ్ల నరేంద్ర (పొన్నూరు), పిడుగురాళ్ల (గల్లా) మాధవి (గుంటూరు పశ్చిమ), బూర్ల రామాంజ నేయులు (ప్రత్తిపాడు), తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ), మహమ్మద్ నసీర్ (గుంటూరు తూర్పు) లకు చంద్రబాబు బీ-ఫారాలు అందజేశారు. పొన్నూరు నుంచి ఏడో సారీ పోటీ చేసే అవకాశం కల్పించారని చంద్ర బాబుకు నరేంద్రకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన ఇంద్రకీలాద్రిపై వేంచేసివున్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.
- బాపట్ల లోక్‌సభ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌తో పాటు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే అనగాని సత్యప్రసాద్ (రేపల్లె), గొట్టిపాటి రవికుమార్(అద్దంకి), ఏలూరి సాంబశివరావు(పర్చూరు), వేగేశన నరేంద్రవర్మ (బాపట్ల), ఎంఎం.కొండయ్య(చీరాల), నక్కా ఆనంద్ బాబు (వేమూరు) బీఫారాలు అందు కున్న వారిలో ఉన్నారు. అనం తరం వేగేశన న రేంద్రవర్మ పిట్టలవానిపాలెం అల్లూరులోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బీఫా రం ఉంచి పూజలు చేయించి వేదపండితు ల ఆశీర్వచనాలు అందుకున్నారు.
- నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే యరపతినేని శ్రీనివాసరావు (గురజాల), జూలకంటి బ్రహ్మారెడ్డి (మాచర్ల), జీవీ ఆంజనేయులు (వినుకొం డ), కన్నా లక్ష్మీనా రాయణ (సత్తెనపల్లి), భాష్యం ప్రవీణ్(పెదకూరపాడు) చంద్రబాబు నుంచి బీఫా రాలను స్వీకరించారు. అధినేత నుంచి బీఫా రం అందుకున్న అనంతరం భాష్యం ప్రవీణ్ తుళ్లూరు మండలం పెదప రిమిలోని తండ్రి బాష్యం వెంక టరావు వద్దకు వెళ్లి దానిని చూ పించి ఆయ న ఆశీస్సు లు తీసుకు న్నారు.

చలువ పందిరి..

సేదతీర!

- ఎన్నికల వేళ పార్టీ కార్యాలయాల్లో వెలసిన తాటాకు పందిళ్లు
- చవితి పందిళ్లు, నవమి పందిళ్లను మించిన స్థాయిలో ఏర్పాట్లు
- ఎన్నికల వేళ ఆయా పార్టీల అభ్యర్థుల హడావుడి
- ప్రతి రోజూ వందలాది మంది కార్యకర్తలతో ఆహ్లాదకర వాతావరణం
- అధికార పార్టీ కార్యాలయాల్లో జోరుగా పప్పుబెల్లాలు, పానకాలు!

చలువ పందిళ్లు చూసి చాలా కాల మయింది. దాదాపు గా ఈ తరంవారు వాటిని చూ సింది గానీ, వాటి గురించి విన్నది గానీ చాలా తక్కువనే చెప్పాలి. ఎన్నికల పుణ్యమా అంటూ అ లాంటి చలువ(తాటాకు) పందిళ్లు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. ఆయా పార్టీల అభ్యర్థుల కార్యాలయాల ముందు పార్టీ కార్యకర్తలకు చల్లని నీడనిస్తూ, సేద తీరుస్తున్నాయి.

గుంటూరు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ఒక నాడు వేసవి వచ్చిందంటే ప్రతి ఇంటి ముందు చలువ పందిళ్లు వెలసేవి. వేసవి ఎండల తాపం నుంచి జనసామాన్యాన్ని రక్షించేవి. మారిన కాలంతోపాటు నగరాలు, పట్టణాలు, చివరికి గ్రామాలు కూడా కాంక్రీట్ జంగళ్లుగా మారిపోయాయి. దీంతో అవి దాదాపుగా కనుమరుగైపోయాయనే చెప్పాలి. తెలుగునాట ఆ సంప్రదాయం పోకుండా వినాయక చవితి, శ్రీరామ నవమికి పందిళ్లు వేస్తూ వుండేవారు. తాటాకులు తెచ్చి వాటితో పందిరి వేస్తే వచ్చే చల్లదనమే వేరు. కానీ ఇప్పుడు అవి కూడా తగ్గుముఖం పట్టాయి. ఎన్నికల పుణ్యమా అంటూ అవి మళ్లీ కళ్ల ముందుకు వచ్చాయి.

200 గజాలను మించిన పందిళ్లు

గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని పార్లమెంటు టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ కార్యాలయం, పశ్చిమ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి కార్యాలయం, తాడికొండ అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ కార్యాలయాలతో పాటు గుంటూరు తూర్పు వైసీపీ అభ్యర్థి నూర్ ఫాతిమా కార్యాలయం ముందు కూడా భారీఎత్తున చలువ పందిళ్లు వెలిశాయి. పార్టీ కార్యాలయాల ముందు వున్న ఖాళీ ప్రదేశాల్లో దాదాపు 200 నుంచి 300 చదరపు గజాల్లో భారీ పందిళ్లు వేశారు. మండే ఎండల కారణంగా పార్టీ కార్యకర్తలకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా పందిళ్లలో భారీ కూలర్లు ఏర్పాటు చేసి వాతావరణాన్ని ఎప్పటికప్పుడు చల్లబరుస్తున్నారు. వందలమంది కార్యకర్తలున్నా వారికి ఇబ్బంది రాకుండా మంచినీళ్లు, మజ్జిగ ఎప్పటికప్పుడు అందిస్తూ పార్టీ ప్రచారాల్లో దూసుకుపోతున్నారు. అయితే అధికార పార్టీవారు ఒకింత ముందుకు అడుగేసి మంచినీళ్లు, మజ్జిగతోపాటు సాయంత్రం అయితే మద్యం ఏర్పాటు చేసి కార్యకర్తలు పక్క చూపు చూడకుండా జాగ్రత్త పడుతున్నారన్న ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఏది ఏమైనప్పటికీ చలువ పందిళ్ల పుణ్యమా అంటూ తెలుగు సంప్రదాయం తిరిగి ఉనికిలోకి వచ్చినట్లయింది. గీత కార్మికులు, తాటాకు అల్లిక వృత్తిదారులకు పదిమందికి పని దొరికినట్లయింది.



పెమ్మసాని కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలువ పందిరి



గల్లా మాధవి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

ఆనందబాబు నేడు నామినేషన్

- కూటమి శ్రేణులతో వేమూరు భారీ ర్యాలీ



వేమూరు, ఏప్రిల్ 21: మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, టీడీపీ, జన సేన, బీజేపీ కూటమి వేమూరు అసెంబ్లీ అభ్యర్థి నక్కా ఆనందబాబు సోమవారం ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చే యనున్నారు. ఇందుకు కూటమి నేతలు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని 89 గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభి మానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆనందబాబు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆయా ప్రాంతాల నుంచి వేమూరులోని ఎన్టీఆర్ పురవే దిక వరకు ర్యాలీగా చేరుకోనున్నారు. అనంతరం వారంతా నాలుగో సారి బరిలోకి దిగుతున్న ఆనందబాబుతో కలిసి తహసీల్దారు కార్యాలయం వరకు ప్రదర్శన చేయనున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు రిటర్నింగ్ అధికారి వద్దకు వెళ్లి ఆనందబాబు నామినేషన్ పత్రాలను సమర్పించనున్నారు.

వలస నేతలకు వసతి

- ఇతర జిల్లాల నేతలను ఆదరించిన ఉమ్మడి గుంటూరు
- ఎక్కువగా ఎంపీల స్థానాల్లోనే

గుంటూరు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు చెందిన వలస రాజకీయ నేతలు చట్ట సభలకు ఎన్నికయ్యారు. ఇక్కడి నేతలు వేరే ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజల ఆదరాభిమానాలు పొంది గెలుపొందడం కష్టం కాగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పోటీ చేస్తున్న వారు ఇక్కడ గెలుపొందుతున్నారు. ప్రధానంగా వారి సొంత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు రిజర్వేషన్‌లో కోల్పోవడంతో పార్టీ పరంగా ఆ ప్రాంతంలో టిక్కెట్లు రాకపోవడం తదితర కారణాలతో గుంటూరు జిల్లా నుంచి ఎంపీలు ఎక్కువమంది లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించారు. వారిలో నెల్లూరు జిల్లా నేతలు ఎక్కువగా ఉన్నారు.

తెనాలి నుంచి కేంద్ర మాజీమంత్రి శివ శంకర్

తెనాలి లోక్‌సభ నియోజకవర్గం ఉన్నప్పుడు హైదరాబాద్‌కు చెందిన కేంద్ర మాజీమంత్రి పి.శివశంకర్ 1998లో తెనాలి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. తెనాలిలో ఎక్కువగా కాపులను అభ్యర్థులుగా బరిలోకి దించడం అప్పట్లో ఆనవాయితీగా ఉండేది. సింగం బసవపున్నయ్య తెనాలిలో 1984, 1989, 1991, 1996 వరకు వరుసగా నాలుగు సార్లు ఎంపీగా పోటీ చేశారు. 1989లో మాత్రమే గెలుపొందారు. 1998లో స్థానిక నేతలు సింగం బసవపున్న య్యని వ్యతిరేకించడంతో కాంగ్రెస్ హైకమాండ్ హైదరాబాద్‌కు చెందిన సుప్రీంకోర్టు న్యాయవాది శివశంకర్‌ను తెరపైకి తెచ్చింది. ఆయన 1998లో గెలుపొందగా 1999లో ఓడిపోయారు.

బాపట్ల, నరసరావుపేటలో గెలిచిన నేదురుమల్లి

మాజీ ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లాకు చెంది న నేదురుమల్లి జనార్ధనరెడ్డి బాపట్ల, నరసరావు పేట నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అప్పట్లో నెల్లూరు లోక్‌సభ స్థానం ఎస్సీలకు రిజర్వు చేశారు. దీంతో జనార్ధనరెడ్డి గుంటూరు జిల్లాను ఎంపిక చేసుకున్నారు. జనార్ధనరెడ్డి 1998లో బాపట్ల నుంచి, 1999లో నరసరావుపేట నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

నెల్లూరు టూ గుంటూరు మేకపాటి, పనబాక

నెల్లూరు జిల్లాకే చెందిన మేకపాటి రాజమోహన్‌రెడ్డి 2004లో నరసరావుపేట నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజమోహన్‌రెడ్డి 1989లో ఒంగోలు నుంచి గెలుపొందారు. 1991లో ఆయనకు ఒంగోలు కాంగ్రెస్ టిక్కెట్ లభించలేదు. మేకపాటి 1996, 1998లో ఒంగోలు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి మాగుంట పార్వతమ్మ, శ్రీనివాసులురెడ్డిపై ఓడిపోయారు. 1999లో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు దివంగత వైఎస్ 2004లో నరసరావుపేట టిక్కెట్ ఇప్పించారు. ఆ సెంటిమెంట్ పని చేస్తుందన్న నమ్మకంతో వైసీపీ ఈ దఫా నెల్లూరు నుంచి అనిల్‌కుమార్ యాదవ్‌ని తీసుకొచ్చి నరసరావుపేట ఎంపీ స్థానానికి బరిలో దింపింది.

- నెల్లూరు జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి 2009లో బాపట్ల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. నియోజకవర్గాల పునర్విభజనలో నెల్లూరు లోక్‌సభ జనరల్ కేటగిరికి కేటాయించారు. పునర్విభజనలో బాపట్ల ఎస్సీలకు కేటాయిం చారు. దీంతో పనబాక లక్ష్మి 2009లో కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశంతో బాపట్లలో పోటీ చేయాల్సి వచ్చింది. విభజన తరువాత పనబాక 2014లో బాపట్లలో పోటీ చేసి ఓడిపోయారు.

గల్లా జయదేవ్‌ని రెండుసార్లు అక్కున చేర్చుకొన్న గుంటూరు

చిత్తూరు జిల్లాకు చెందిన గల్లా జయదేవ్ గుంటూరు ఎంపీగా 2014, 2019 ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందారు. వరుసగా మూడో సారి టీడీపీ తరఫున పోటీ చేసి, హ్యాట్రిక్ కొట్టే అవకాశం ఉన్నప్పటికీ ఆయన కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకొని గుంటూరు ఎంపీ సీటుని డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు త్యాగం చేశారు. జయదేవ్ తన సొంత జిల్లాలోని చిత్తూరు, తిరుపతి లోక్‌సభస్థానాలు ఎస్సీలకు రిజర్వు అయిన కారణంగా గుంటూరుకు వచ్చారు.

కావలి నుంచి వచ్చి బాపట్లలో గెలుపొందిన శ్రీరాం మాల్యాద్రి

నెల్లూరు జిల్లా కావలి ప్రాం తానికి చెందిన రిటైర్డు ఐఆర్ ఎస్ అధికారి శ్రీరాం మాల్యాద్రిని బాపట్ల ప్రజానీకం 2014లో ఆదరించింది. తటస్థుడిగా తెలు గుదేశం పార్టీ అధినేత చంద్ర బాబునాయుడు శ్రీరాం మాల్యాద్రిని 2009 నుంచి 2019 వరకు మూడు సార్లు పోటీ చేసే అవకాశం కల్పించారు. ఆయన 2014లో గెలుపొంది, 2009, 2019లో ఓటమి పాలయ్యారు.



పి.శివశంకర్



నేదురుమల్లి జనార్ధనరెడ్డి



మేకపాటి రాజమోహన్‌రెడ్డి



పనబాక లక్ష్మి



గల్లా జయదేవ్



శ్రీరాం మాల్యాద్రి

మీ కష్టాలు వింటే..

నాకూ బాధగానే వుంది

- మరో రెండు నెలల్లో మీ కష్టాలన్నీ తొలగిపోతాయి
- నారా బ్రాహ్మణి
- మహిళా కూలీల కష్టాలు విని స్పందించిన లోకేశ్ సతీమణి

మంగళగిరి, ఏప్రిల్ 21: మీ కష్టాలు వింటుంటే నాకూ చాలా బాధ కలుగు తుంది.. రెండు నెలలు ఆగితే మీ కష్టాలు తొలగిపోతాయి. రాజధానికి భూములిచ్చి న రైతులను చంద్రబాబు ప్రభుత్వం ఆ దుకుంటుంది... అని లోకేశ్ సతీమణి నా రా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా రాజధాని గ్రామమైన బేతపూడిలో ఆదివారం ఉదయం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మల్లెతోటలలో పనిచేస్తున్న మ హిళా కూలీలను ఆమె పలకరించి వారి సాధకబాధకాలను గు రించి విచారించారు. రోజంతా కష్టపడినా బతుకుబండిని లాగ డం చాలా కష్టంగా మారిందని పలువురు కూలీలు బ్రాహ్మణి వద్ద వాపోయారు. అన్నీ ధరలు పెరిగిపోయాయి. కూలీ రేట్లు మాత్రం అలాగే వున్నాయి.. చాలీచాలని సంపాదనతో... పెరిగి న ధరాభారంతో అప్పుల పాలవుతున్నామని మహిళా కూలీలు ఆందోళన చెందారు. అన్నీ తగ్గిస్తానంటూ మాయమాటలు చె ప్పి ఓట్లేయించుకుని అధికారంలోకి వచ్చిన జగన్.. వున్న ప న్నులను పెంచడంతోపాటు చెత్తపన్ను వంటి కొత్తరకాల ప న్నులు వేసి తమ నడ్డి విరిచేశాడని వాపోయారు. బేతపూడికి చెందిన దుర్గ అనే మహిళ మాట్లాడుతూ నిత్యావసరవస్తువు ల ధరలు బాగా పెరిగాయ్.. గతంలో కిలో రూ.70 ఉన్న కం దిపప్పు ఇప్పుడు రూ.170 అయింది. కరెంటు బిల్లులు పెంచి పెన్షన్ కట్ చేసేస్తున్నారు. మాకోడలు బీఈడీ చేసి ఉద్యోగం లేక ఇంట్లో కూర్చొంటుందని తన బాధను వెళ్లగక్కింది. కనక దుర్గ అనే మరో మహిళ మాట్లాడుతూ రాజధాని ప్రాంతం లో వ్యవసాయ కూలీలకు గతంలో ఇచ్చిన పెన్షన్‌లను రెండే ళ్లుగా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. అమరావతి పనులను నిలిపివేయడంతో తమ బిడ్డ లు ఉపాధి లేక చిన్నాచితకా పనులకు వెడు తూ నానా ఇబ్బందులు పడుతున్నారని తెలి పింది. కురగల్లుకు చెందిన వీరరాఘవమ్మ అనే మహిళ మాట్లాడుతూ రాజధాని కూలీ లకు గతంలో ఇచ్చిన రూ.2500 పెన్షన్‌ను రె ట్టింపు చేశామని చెబుతున్నారు. కానీ ఆ డ బ్బులను ఎవరికిస్తున్నారో తనకైతే అర్థం కా వడం లేదని వాపోయింది. నవులూరుకు చెందిన కోవూరు పద్మ మాట్లాడుతూ రేషన్ బండ్ల ద్వారా బియ్యం పంపిణీ సరిగ్గా చే యడం లేదని ఫిర్యాదు చేసింది. మంగళగి రిలో రేషన్ మాఫియా నడుస్తుందన్నారు. ఇవే బండ్ల ద్వారా కొన్నిసార్లు ప్లాస్టిక్‌తో కూ డిన కల్తీ బియ్యం వస్తున్న సందర్భాలు కూడా చాలానే వున్నాయని ఫిర్యాదుచేశా రు. గత నాలుగైదేళ్లుగా ఎటువంటి పనుల్లే క ఇబ్బందులు పడుతున్న తమకు తినడా నికి సరియైన బియ్యం కూడ ఇవ్వకుంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. గతంలో రే షన్ దుకాణాల ద్వారా ఎన్నో నిత్యావసర సరుకులను పంపిణీ చేసేవారు.. ఇప్పుడవ న్నీ బంద్ చేసేశారని పద్మ తన ఆవేదన ను వెళ్లగక్కింది. రాజధానికి తాము ఆరెకరాల భూమిని ఇచ్చి నేడు పూలు అమ్ముకుని బతుకుతున్నామని జూటా వెంకటేశ్వరమ్మ అనే మహిళా రైతు తన ఆగ్రహాన్ని వెళ్లగక్కింది. గత మూడేళ్లుగా కౌలు డబ్బులు చెల్లించకుండా తమను అనేకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె వాపోయింది. ఇక్కడ రాజధాని కడతారు. మా పి ల్లలకు జాబులొస్తాయన్న ఆశతో రాజధానికి భూములిచ్చామని వెం కటేశ్వరమ్మ బాధను వ్యక్తంచేసింది. తమకు కనీసం రేషన్‌కార్డులు కూడా లేవని తమను ఎలాగైనా ఆదుకోవాలని ఆమె వేడుకుంది.

అనంతరం బ్రాహ్మణి మాట్లాడుతూ మల్లెతోటల్లో పనిచేస్తున్న మహిళా కూలీలు ఖాళీ సమయంలో తాము ఏర్పాటుచేసిన స్త్రీ శక్తి కేంద్రాలకు వచ్చి శిక్షణ తీసుకుని అదనపు ఆదాయాన్ని పొందవ చ్చునన్నారు. ప్రతిపక్షంలో వున్నప్పటికీ తన భర్త లోకేశ్ గత అయిదేళ్లుగా మంగళగిరిలో సొంత నిధులతో 29 రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. మహిళల స్వయం ఉపాధికి ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. మీ ప్రేమాభిమానాలు చూస్తుంటే చాలా ఆనందం కలుగుతుందన్నారు. జ రగనున్న ఎన్నికల్లో లోకేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే.. అందరి కష్టాలు దూరమైపోతాయని బ్రాహ్మణి అన్నారు.



బేతపూడి మల్లెతోటలో మహిళా కూలీల సాధక బాధకాలను గురించి వాకబు చేస్తున్న బ్రాహ్మణి

కార్పొరేట్‌కు దీటుగా పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రి

- గత టీడీపీ హయాంలో అభివృద్ధి
- ఎమ్మెల్యే ఏలూరి చొరవతో రూ.5కోట్ల నిధులు
- అన్ని వసతులతో అందుబాటులోకి వైద్యసేవలు

పర్చూరు, ఏప్రిల్ 21 : ఓ పక్క వసతులు, మరో పక్క వైద్యులు లేక కునారిల్లిన పర్చూరు ప్రభుత్వ వైద్యశాల నేడు సకల వసతులతో కార్పొరేట్ హాస్పిటల్‌గా రూపుదిద్దుకుంది. ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకోవడంతోపాటు వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కూడా లేని పరిస్థితి నెలకొంది. దీంతో ఆసుపత్రివైపు ప్రజలు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు. కొద్దిపాటి అనారోగ్య సమస్య వచ్చినా పట్టణ ప్రాంతాలకు పరుగులు తీయాల్సి వచ్చేది. దీంతో నిరుపేద రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. పర్చూరు వైద్యశాల దుస్థితిని, రోగుల ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెంటనే స్పందించారు. యుద్ధప్రాతిపదికన ఆసుపత్రిని అభివృద్ధి చేశారు. పేదలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. వైద్యశాల స్థితిగతులను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం అప్పటి వైద్య ఆరోగ్య మంత్రి కామినేని శ్రీనివాసరావును పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆసుపత్రిని చూసిన కామినేనికి ఎమ్మెల్యే ఏలూరి సమస్యలను వివరించారు. ఏలూరి ప్రత్యేక చొరవతో రూ.5కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రి సకల వసతులతో రోగులకు అందుబాటులోకి వచ్చింది.


కార్పొరేట్‌ను తలపిస్తున్న పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రి


రోగులతో కిటకిటలాడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి


రోగులకు సేవలందిస్తున్న డాక్టర్ సౌమ్య

నిత్యం వందల సంఖ్యలో రోగులు

గతంలో పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు రావాలంటేనే భయపడే వారు. ఏలూరి చొరవతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో రోజూ వందల సంఖ్యలో రోగులు వచ్చి సేవలను వినియోగించుకుంటున్నారు.

కుటుంబ నియంత్రణకు నోచుకోని చోట శస్త్ర చికిత్సలు

గతంలో కనీసం విద్యుత్ సౌకర్యం కూడా లేక కుంటుంబ నియంత్రణ ఆపరేషన్‌లకు కూడా నోచుకోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం గర్భిణులకు శస్త్ర చికిత్సలు సైతం నిర్వహిస్తున్నారు. ఏలూరి కృషిని రోగులు అభినందిస్తున్నారు.

అందుబాటులోకి మార్చురీ

గతంలో ప్రమాదాలు జరిగి మరణిస్తే పోస్టుమార్టం కోసం చీరాల తరలించాల్సి వచ్చేది. దీంతో వ్యయ భారంతో, సమయంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చేది. రోజుల తరబడి కుటుంబ సభ్యులు నిరీక్షించాల్సి వచ్చేది. వైద్యశాల అభివృద్ధితోపాటు మార్చురీని కూడా పర్చూరు వైద్యశాలలో అందుబాటులోకి తెచ్చారు.

పర్చూరు ప్రజలకు బహిరంగ విన్నపం

మీ రుణం తీర్చుకోలేను.. నన్ను క్షమించండి



గౌరవనీయులైన పర్చూరు నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు నమస్కారాలు. నాతండ్రి గొట్టిపాటి నరసింహారావు మరణానంతరం నాకు జగన్‌గారు పర్చూరు ఇన్‌చార్జిగా ప్రకటించినప్పటి నుంచి నా ప్రయాణం మీతోనే సాగింది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో నేను ఓడిపోయాను. ఆ తర్వాత 5 సంవత్సరాల పోరాటంలో నాతో ఎన్నో కేసులు, అవమానాలు పడ్డారు. నా సుఖాల్లో కంటే నా కష్టాల్లోనే నాకు తోడుగా నీడగా నిలిచారు. ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీర్చుకోలేను. ఇన్‌చార్జిల మార్పుల నేపథ్యంలో కొత్తవారితో సమన్వయ లోపం వల్ల కష్టపడే నాయకులకు, అసలైన వైసీపీ కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయాను. నన్ను క్షమించండి. 2014 ఎన్నికల్లో నా కష్టం. నా త్యాగం మీ అందరికీ తెలిసిందే. నా కష్టంలో నా అక్క గొట్టిపాటి లక్ష్మి నాకు తోడుగా నిలిచారు. నేను 150 ఎకరాలు అమ్మినా ఏంటి? ఎందుకు? అని అడగకుండా సంతకం పెట్టింది. ఇల్లు వాకిలి తాకట్టు పెట్టినా నన్ను ఏనాడూ ప్రశ్నించలేదు. మెడికల్ క్యాంపు పెట్టడం కానీ, పర్చూరు కార్యకర్తలు ఎవరు వెళ్లినా నామ మాత్రపు ఫీజు తీసుకుని వైద్యం చేశారు. ఇప్పటి వరకు నా అక్క నన్ను ఏమీ అడగలేదు. కానీ ఇప్పుడు ఈ ఎన్నికల్లో నాకు తోడుగా నిలబడు అని అడిగింది. నా అక్కకి తోడుగా నిలబడడం నాధర్మంగా భావించి, దర్శికి వెళ్తున్నాను. జగనన్న నన్ను క్షమించండి. నాకు మీరు ఎంతో ప్రేమ, ఆప్యాయత చూపించారు. కానీ నా ధర్మం నేను నిర్వర్తించి, నావంతుగా నా అక్కకి తోడుగా ఉండాలని నిర్ణయించుకున్నాను.

- ఇట్లు మీ.. గొట్టిపాటి భరత్

Advt

సైకిలెక్కిన జడ్పీటీసీ మాజీ సభ్యుడు కొల్లా

- ఆయనతోపాటు నాగులపాలెంలో పలువురి చేరిక
- ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి
- అరాచక పాలనకు ఇక ముగింపు
- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సాంబశివరావు

పర్చూరు, ఏప్రిల్ 21: పర్చూరు తొలి ఎమ్మెల్యే కొల్లా రామయ్య తనయుడు జడ్పీటీసీ మాజీ సభ్యుడు కొల్లా సుభాష్ సైకిల్ ఎక్కారు. ఏలూరి క్యాంపు కార్యాలయంలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో పార్టీలోకి చేరారు. సుభాష్‌కు ఏలూరి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సుభాష్‌తోపాటు గ్రామానికి పలువురు వైసీపీకి గుడ్‌బై చెప్పారు. అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర పరిస్థితి గాడిన పడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. కలసి కట్టుగా పనిచేసి అరాచక వైసీపీని ఇంటికి సాగనంపాలని ఏలూరి వారికి పిలుపు నిచ్చారు. అలాగే పర్చూరు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన వైసీపీ శ్రేణులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

నాగులపాలెంలో..

కొల్లా సుభాష్‌తోపాటు, పలువురు పర్చూరు మండలానికి చెందిన వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. వారిలో వైదన ఆదినారాయణ, పోట్రు వెంకటనారాయణ, షేక్ షకూర్, మహ్మద్ ఫయాజ్, దాసరి శివనారాయణ, దాసరి ప్రశాంత్, కాల్వ హరిబాబు, దామచర్ల లింగేశ్వరరావు, పులిపాటి ఎలీషా, యాటగిరి శ్రీనివాసరావు, రాపూరి నాగరాజు, రాపూరి ఏడుకొండలు, పఠాన్ కాలేషా, జయంపూర్ రామయ్య దామచర్ల నాగరాజు, అమ్మా తిరుపతయ్య ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దూళిపల్లి వెంకటస్వామి, కొల్లా శ్రీనివాసరావు(ఫ్యాక్టరీ) ఉన్నారు.

వలపర్ల ద్వారకాపాడులో..

మార్టూరు మండలం వలపలర్ల ద్వారకాపాడుకు చెందిన పలువురు వైసీపీ నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారిలో దేవకొండ రామాంజనేయులు, దేవరకొండ శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, దేవరకొండ ఏడుకొండలు, అంజయ్య, కార్తీక్, సూర్యనారాయణ, పాలపర్తి తిరుపతయ్య, పాలపర్తి సుబ్బారావు, దుర్గ, గోవింద్, ఆదినారాయణ, అంజయ్య వెంకట్రావు, వనపర్తి వెంకట కోటేశ్వరరావు ఉన్నారు.

మార్టూరులో..

మార్టూరు నుంచి వల్లెపు శ్రీనివాసరావు, ఉప్పు అంకమ్మ, పల్లపు సాంబశివరావు, పల్లపు వెంకటేశ్వర్లు, రామిశెట్టి అంజనేయులు, వేముల ఆంజనేయులు, వేముల రమేష్, తన్నీరు సాంబశివరావు, దేరంగుల వెంకట్రావు, గుంజి కొండలు, చిన్నకుర్రే మణికుమార్, కుంచాల పున్నారావు, కోవూరు అంకమ్మరావు, ధర్మవరపు గురవయ్య, కొప్పూరి కృష్ణారావు, కొప్పూరి లక్ష్మణ్, చిన్నకర్రి మోషే, దేరంగుల నాగేశ్వరరావు, వల్లపు బంగారు బాబు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.


టీడీపీలో చేరిన గంగవరం ఎస్సీలు

గంగవరంలో..

ఇంకొల్లు మండలం గంగవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చేరారు. వారిలో వలేరు వెంకటేశ్వర్లు, కవల జెమేష్, కవల కృష్ణ, బొనిగల చిట్టిబాబు, నూకతోటి వేణుబాబు, కొమరబత్తిన మరియమ్మ, కొమరబత్తిన శ్రీనివాసరావు, నూకతోటి ప్రసంగరావు, నూకతోటి నాగేశ్వరరావు, ఏసుదాసు, శ్యాంబాబు, కంచర్ల కాలేబు, ప్రభుదాసు, చావా గోపి, గంగవరపు పోలీష్ ఉన్నారు.

టీడీపీలో చేరిన గంగవరం ఎస్సీలు

ఇంకొల్లు : ఇంకొల్లు మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన ఎస్సీలు ఆదివారం టీడీపీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు ఆధ్వర్యంలో ఏలూరి సాంబశివరావు సమక్షంలో చేరగా వారికి కండువాలు వేసి ఏలూరి ఆహ్వానించారు. వలేరు వెంకటేశ్వర్లు, కొణిగల చిట్టిబాబు, నూకతోటి ప్రసంగిరావు, వేణు, నాగేశ్వరరావు, ఏసుదాసు, చావా గోపీ, కవల కృష్ణ, కంచర్ల కాలేబు, ప్రభుదాసు, కవల జేమ్స్, లుదియా, శ్రీనివాసరావు, శ్యాంబాబు ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు కరి వీరాంజనేయులు, వీరగంధం ఆంజనేయులు, నాగేంద్రమ్మ, మాజీ సర్పంచ్ ఆడె విజయలక్ష్మి, భవనం విద్యాసాగర్‌రెడ్డి, భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

టీడీలో చేరిన సొసైటీ అధ్యక్షుడు పోపూరి

సైకిల్ ఎక్కిన వలపర్ల, జాగర్లమూడి, మార్టూరు, బొల్లాపల్లి వాసులు


సుభాష్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఏలూరి

పర్చూరు, ఏప్రిల్ 21: తెలుగుదేశం పార్టీలోకి వలసల జోరు కొనసాగుతూనే ఉంది. యద్దనపూడి మండలం పెద్ద జాగర్లమూడి, మార్టూరు, మండలం వలపర్ల, బొల్లాపల్లి, మార్టూరు హనుమంతురావు కాలనీకి చెందిన పలు కుటుంబాలు ఏలూరి సమక్షంలో ఆదివారం టీడీపీలో చేరారు. బొల్లాపల్లికి చెందిన వైసీపీ సీనియర్ నేత, సొసైటీ అధ్యక్షుడు పోపూరి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో పలువురు సైకిల్ ఎక్కారు. వారిలో వల్లపు సుబ్బారావు, రామాంజనేయులు, గోరంట్ల వెంకట్రావు, వల్లపు అంకారావు, వల్లపు అంకమ్మరావు, గోగులపాటి శ్రీనివాసరావు, కోవూరు వెంకట్రావు తదితరులు ఉన్నారు. అలాగే వలపర్లలో వైసీపీకి పలువురు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరారు. వారిలో బూరగ శ్యామ్ కుమార్, పులిపాటి ధరమంత్రి, బూరుగ రవీంద్ర, బూరుగ లీలాంబరం, చిన్న యోహాను, అజయ్, మూకిరి ఆదాం, సునీల్ తదితరులు ఉన్నారు. పెద్ద జాగర్లమూడికి చెందిన షేక్ మస్తాన్‌వలి, షేక్ అన్వర్, షేక్ హజరాబి, షేక్ చిన్న నాగూర్, పెద్ద నాగూర్, షేక్.చీరాల బాజీ, సలాం, షేక్.మషకూర్ అలీ, షేక్.గౌస్, బాజీ తదితరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మార్టూరు హనుమంతురావు కాలనీకి చెందిన షేక్ రహిమాన్ ఆధ్వర్యంలో గుంటూరు లక్ష్మీ, సువర్ణకుమారి, షేక్.మస్తాన్, బి.శివనాగమల్లేశ్వరి కుమారి, బీ అత్తర్, రాజమ్మ, సుబ్బాయమ్మ, ధనలక్ష్మీ, షేక్.జిలానీ, సుబ్బారావు, అంజనాదేవి, అమీనా టీడీపీలో చేరారు. చేరినవారందరికీ ఏలూరి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ కలిసికట్టుగా కూటమి అభ్యర్థుల విజయానికి శ్రమించాలని కోరారు.


సొసైటీ అధ్యక్షుడు పోపూరికి కండువా వేస్తున్న ఏలూరి


కొత్తపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న కమల్‌కిషోర్

టీడీపీ కూటమితోనే వైసీపీ విధ్వంస పాలనకు విముక్తి

కొత్తపాలెం, గుంటుపల్లిలో బాబీ ఇంటింటి ప్రచారం


బల్లికురవ, ఏప్రిల్ 21 : వైసీపీ విధ్వంస, అరాచక పాలన నుంచి ప్రజలకు విముక్తి కావాలంటే టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని యువనేత గొట్టిపాటి కమల్‌కిషోర్ (బాబీ) అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపాలెం, గుంటుపల్లి గ్రామాలలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబీ ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ పథకాలు, టీడీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించారు. ఒక్క చాన్స్‌తో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్‌రెడ్డికి మరో చాన్స్ ఇచ్చి ప్రజలు తప్పు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. జగన్‌రెడ్డి చేతగాని పాలనతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను యువత కోల్పోయారన్నారు. దూరదృష్టి, పాలనాదక్షత ఉన్న చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకున్నప్పుడే అభివృద్ధి, మీ పిల్లలకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, పేదల కష్టాలు తీరుతాయని అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా గొట్టిపాటి రవికుమార్‌ను, ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బాబీ కోరారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూములు, ప్రభుత్వ భవనాలు దేనికీ పనికిరాకుండా జగన్‌రెడ్డి నేలమట్టం చేశారన్నారు. చంద్రబాబుది అభివృద్ధి పాలనైతే.. జగన్‌రెడ్డిది విధ్వంస పాలన అని, ఇలాంటి వ్యక్తి ఎప్పటికీ రాజకీయాల్లోకి రాకుండా ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. బటన్ నొక్కి మోసం చేస్తున్న వైసీపీ పాలకులను ఇంటికి పంపేందుకు మీకూ బటన్ నొక్కే చాన్స్ వచ్చిందని, అందరూ విజ్ఞతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని కమల్‌కిషోర్ కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మలినేని గోవిందరావు, దూళిపాళ్ల వీరాంజనేయులు, చల్లగుండ్ల రాంబాబు, దూళిపాళ్ల పున్నారావు, మాలపాటి పోతురాజు, కట్టా రాఘవేంద్ర, ఏల్చూరి వీరాంజనేయులు, వెంకట్రావు, పుచ్చకాయల సుబ్బరామయ్య, ముక్కపాటి అంజయ్య, చల్లగుండ్ల భూరామయ్య, బండారు శేషయ్య, దూళిపాళ్ల హనుమంతురావు, మాదాల సాంబయ్య, పుచ్చకాయల వెంకట్రావు, పలు గ్రామాల నేతలు పాల్గొన్నారు.

వలపర్లలో కూటమి శ్రేణుల ప్రచారం


వలపర్లలో ప్రచారం చేస్తున్న శ్రేణులు

మార్టూరు, ఏప్రిల్ 21 : టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదివారం మండలంలోని వలపర్ల గ్రామంలో కూటమి పార్టీల నాయకుల, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆర్యవైశ్యులు ఉండే వీధిలో జరిగిన ప్రచారంలో సైకిల్ ఓటు వేసి కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. మీరు వేసే ఓటు రాష్ట్ర భవిష్యత్‌పై ఆధారపడి ఉందన్నారు. ఒకసారి చేసిన తప్పుతో రాష్ట్రం నాశనమైందని, మరోసారి పొరపాటు జరగకుండా సుభిక్ష పాలన అందించే చంద్రబాబుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం పర్చూరులో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న ఏలూరికి మద్దతుగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య నాయకులు, మాజీ ఎంపీటీసీలు అర్వపల్లి శ్రీనివాసరావు, వంకాయల వెంకట సుబ్బారావు, మల్లికార్జున ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కంభం పాటి హనుమంతరావు, గుంటి వెంకటేశ్వర్లు, టీ అనిల్‌కుమార్, జనసేన అవినాష్, బీజేపీ నాయకులు హరగోపాల్ పాల్గొన్నారు.

వచ్చేది టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం


మిన్నెకల్లులో ప్రచారం నిర్వహిస్తున్న హర్షవర్ధన్

సంతమాగులూరు, ఏప్రిల్ 2 : మరో 40 రోజుల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం వచ్చి అరాచక, విధ్వంస వైసీపీ పాలన నుంచి ప్రజలకు విముక్తిని కల్పిస్తుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ తెలిపారు. సంతమాగులూరు మండలం మిన్నెకల్లు గ్రామంలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా గొట్టిపాటి హర్షవర్ధన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుపరిపాలన కోసం కూటమిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హర్షవర్ధన్ అన్నారు. జగన్‌రెడ్డి అహంకారమే ఆయన రాజకీయ పతనానికి దారి తీసిందన్నారు. ఒక్క చాన్స్‌తో అధికారంలోకి వచ్చిన జగన్ దోపిడీ, దౌర్జన్యం, విధ్వంసాలతో రాష్ట్రాన్ని నామరూపాలు లేకుండా చేశారన్నారు. కనీసం రోడ్లు కూడా వేయలేని దౌర్భాగ్య స్థితికి తీసుకొచ్చారన్నారు. ఊళ్లంతా ఏకమై ఓటుతో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి బంగాళఖాతంలో కలపాలన్నారు. ఐదేళ్లలో అభివృద్ధిని విస్మరించి సొంత మద్యం వ్యాపారంతో పేదలను, యువత జీవితాన్ని నాశనం చేశారన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసగించారన్నారు. అన్ని ధరలు, కరెంట్ చార్జీలు, పన్నులతో పేదలను బాదేశారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గాడిపర్తి వెంకట్రావు, దూపాటి ఏసోబు, తేలప్రోలు రమేష్, వాసిరెడ్డి, ఏడుకొండలు, చింతా రామారావు, శ్రీరామమూర్తి, కోటేశ్వరరావు, గురు యాదవ్, సుజాత, కృష్ణ, రామాంజి, మురళి, అంకమ్మరావు, బాషా, బాజీ మసూద్ హఫీస్ లాల్‌బుడే, మీరస, మస్తాన్‌వలి పాల్గొన్నారు.


డాక్టర్ పూర్ణచంద్‌ను సన్మానిస్తున్న శ్రీరామమూర్తి దంపతులు

ప్రాచీన కావ్యాలను కాపాడాల్సిన బాధ్యత రచయితలదే

అద్దంకిటౌన్, ఏప్రిల్ 21 : ప్రాచీన కావ్యాలను పునర్ మూల్యాంకనం చేయాల్సిన బాధ్యత రచయితలపై ఉందని పురస్కార గ్రహీత, డాక్టర్ జీవీ పూర్ణచందు అన్నారు. ఆదివారం స్థానిక మారంవారి సేవా సదన్‌లో పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ సాహిత్య పురస్కార సభ డీవీఎం సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పూర్ణచందు మాట్లాడుతూ పంచతంత్రం కథలు రాసిన చిన్నయ సూరి అచ్చ తెనుగు పదాలను తన గ్రంథాలలో విరివిగా వాడారని, వాటి అర్థాలు తెలియక చాలా మంది ఆయన్ని అపార్థం చేసుకున్నారన్నారు. అందుకోసమే నేను ఆయన పదకోశం కోసం పరిశోధన చేస్తున్నానని తెలిపారు. అన్నమయ్య తన కావ్యాలలో అచ్చతెలుగు పదాలలలో ఆనాటి ఆహార ప్రదార్థాలను చొప్పించారన్నారు. మంచి కవి కావాలంటే మంచి గురువు, మంచి పుస్తకాలు వరంగా లభించాలన్నారు. వాటిని విస్తృతంగా చదివి, రాసి, వాటిలో అవసరమైన పదాలను జల్లెడపట్టి వేరుచేసి నాణ్యమైన కవిత్వాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా మిత్రమండలి సభ్యులు పలువురు పూర్ణచందు రచించిన పుస్తకాలను సభకు పరిచయం చేశారు. అనంతరం పూర్ణచందుకు పురస్కారాన్ని పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజాలు అందజేయగా మిత్రమండలి సభ్యులు ఆయన ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చప్పిడి వీరయ్య, వారణాసి రఘురామశర్మ, కేవీ పోలిరెడ్డి, డాక్టర్ యూ దేవపాలన, ఆర్వీ రాఘవరావు, ఇలపావులూరి శేషతల్పసాయి, కొండాకావూరి కుమార్, వీరవల్లి రుద్రయ్య పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు


కవాతు చేస్తున్న బలగాలు

పర్చూరు, ఏప్రిల్ 21 : శాంతి భద్రతలకు విఘాతం కల్గించేవారిపై చర్యలు తప్పవని ఎస్ఐ ఆర్.రమేష్ హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు పోలీసు బలగాల ఆధ్వర్యంలో గ్రామంలో కవాతు నిర్వహించారు. పర్చూరు గ్రామంలోని ప్రధాన రహదారులతో పాటు, అంబేడ్కర్ నగర్, ఇందిర కాలనీ, ముస్లిం వీధుల్లో కవాతు నిర్వహించారు. ఎవరూ ఎలాంటి వివాదాలు, ఘర్షణలలో తలదూర్చవద్దన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నిలకను నిర్వహించటమే లక్ష్యంగా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందన్నారు.



వైసీపీ పాలనలో స్థానిక సంస్థలు నాశనం

- మంచి నీటినీ ఇవ్వలేని దుస్థితి
- అధికారంలోకి రాగానే మున్సిపాలిటీలో వసతులు
- కూటమి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి

అద్దంకిటౌన్, ఏప్రిల్ 21 : స్థానిక సంస్థలను వైసీపీ చేసిందని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆదివారం అద్దంకి పట్టణంలో 9వ వార్డులో గొట్టిపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. వార్డులలోని సమస్యలను స్థానికులు రవికుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వార్డులలో మహిళలు తన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తానన్నారు. జగన్‌రెడ్డి పంచాయతీ, మున్సిపల్ నిధులు వేల కోట్లను లాక్కొన్నారని, కనీసం తాగునీటిని సక్రమంగా ఇవ్వలేకపోయారన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు శాశ్వత మంచి నీటి పథకాన్ని రూ.90కోట్ల మంజూరు చేశారని గుర్తు చేశారు. దానిని అరకొర పనులతో నిర్లక్ష్యంగా వదిలేసి పట్టణ ప్రజలను తాగునీటికి ఇబ్బందులు పడేలా చేశారన్నారు. కేవలం బటన్ నొక్కి పథకాలను అరకొరగా వర్తింపచేసి నిజమైన పేదలకు జగన్‌రెడ్డి అన్యాయం చేశారని గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులందరికీ పథకాలు వర్తింపచేస్తామన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి వసతులు కల్పిస్తామన్నారు. మున్సిపాలిటీ నివాసులను ఫైన్‌లు వేసి ట్యాక్స్ కట్టాలని వేధిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు పలకాలన్నారు. ఓటుతో జగన్‌రెడ్డిని శాశ్వతంగా ఇంటికి పంపాలని గొట్టిపాటి కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.


9వ వార్డులో ప్రచారం చేస్తున్న గొట్టిపాటి

విజయాన్నియ్యమ్మా గంగాభవానీ

ఇష్టదైవానికి కొండయ్య పూజలు

చీరాల, ఏప్రిల్ 21 : కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామ పరిధిలోని ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో వేంచేసిన తమ కుటుంబ ఇష్టదైవం వెల్లమ్మ సమేత గంగా భవానీదేవి ఆలయం వద్ద టీడీపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నుంచి 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థిగా చీరాల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు బీఫాంను కొండయ్య అందుకున్నారు. అనంతరం తమ ఇష్టదైవం వెల్లమ్మ సమేత గంగాభవానీ ఆలయంలో అమ్మవార్ల చెంత బీఫాంను ఉంచి కొండయ్య నమస్కరించారు. ఎలాంటి అవాంతరాలు కలగకుండా విజయాన్ని ఇవ్వమ్మా అని వేడుకున్నారు. ఎన్నికలలో గెలవాలని కోరుకున్నారు.


అమ్మవారి ముందు బీఫాం ఉంచి నమ్మస్కరిస్తున్న కొండయ్య

పలువురు టీడీపీలో చేరిక

మండల పరిధిలోని తోటవారిపాలెం, పాత చీరాల, కావూరివారిపాలెం, వాడరేవు తదితర గ్రామాలకు చెందిన పలువురు యువకులు ఆదివారం టీడీపీ కార్యాలయంలో కొండయ్య కుమారుడు మహేంద్రనాథ్ సమక్షంలో టీడీపీలో చేరారు. కూటమి అభ్యర్థుల గెలుపుకు విశేషంగా కృషి చేయాలని మహేంద్రనాథ్ వారికి సూచించారు.

బోయినవారిపాలెంలో ప్రచారానికి విశేష స్పందన

మండలంలోని బోయినవారిపాలెం గ్రామం లో ఆదివారం టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య శ్రేణులతో కలసి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన వచ్చింది. దీంతో శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతున్న క్రమంలో పలువురు మన కొండయ్య, మన కొండన్న అంటూ ఒకరికొకరు చెప్పుకుంటూ స్వాగతించడం కనిపించింది. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు దేవాలయ పునఃప్రతిష్ఠ

యద్దనపూడి, (మార్టూరు) ఏప్రిల్ 21 : యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో సోమవారం శ్రీ గంగా పార్వతీ సమేత భోగ మల్లేశ్వర స్వామి దేవస్థానం పునఃప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా 18వ తేదీ నుంచి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, వ్రతాలు, హోమం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సోమవారం పునఃప్రతిష్ఠ కార్యక్రమం ముగిసిన తర్వాత భారీగా అన్న సంతర్పణ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి భక్తులు విశేషంగా తరలిరావాలని వారు కోరారు.

కారు ఢీకొని బైకిస్టుకు గాయాలు

పర్చూరు, ఏప్రిల్ 21 : కారు ఢీకొని ద్విచక్ర వాహనదారునికి తీవ్రగాయాలైన సంఘటన పాత మద్రాసు రోడ్డులోని పర్చూరు మండలం అడుసుమల్లి వద్ద శనివారం రాత్రి జరిగింది. చీరాల నుంచి గుంటూరు వైపు వెళుతున్న కారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈప్రమాదంలో ద్విచ్రవాహన దారునికి తీవ్ర గాయాలయ్యాయి. 108లో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కారు చీరాల రెవెన్యూ అధికారిదిగా తెలిసింది.